بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 8
సంచిక : 43
వార్షిక చందా 600/-రూ॥

**26 అక్టోబర్ 2023 క్రీ, శ. 10 రబీఉస్సాని 1445 హి,ఖ. 26 ఇఖా 1402 హి, శ.**

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَقَدۡ صَرَّفۡنَا لِلنَّاسِ
فِیۡ ہٰذَا الۡقُرۡاٰنِ مِنۡ کُلِّ مَثَلٍ ۫
فَاَبٰۤی اَکۡثَرُ النَّاسِ اِلَّا کُفُوۡرًا
(بنی اسرائیل:90)

**అనువాదం:** ఈ ఖుర్ఆన్ నందు లోకుల కొరకు మేము నిదర్శనములను త్రిప్పి త్రిప్పి వివరించి యున్నాము. అయినను పలువురు కేవలము కృతఘ్నత తెలుపుచు నిరాకరించిరి.

(బనీ ఇస్రాయీల్: 90)

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**సమయానుకూలంగా మానవుల సంస్కరణ కొరకు ధర్మమును హృదయాలలో పునరుద్ధరించుటకు పంపబడినవాడను నేనే. సత్యము జయించును. పూర్వమున్న తళతళలాడు ప్రకాశవంతమైన రోజు మరళ ఇస్లాం కొరకు వచ్చును. పూర్వము తళతళలాడు సూర్యుడు మరల తమ ప్రకాశమును వెదజల్లును.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌఊద్ మరియు మహ్దియే మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.**

ఒక దాసుని సార్వజనిక లాభముకై ప్రత్యేకించి ఇస్లాం సందేశమును ప్రకటించుటకు, హజ్రత్ ఖైరుల్ అనామ్ కాంతిని వ్యాపింప జేయుటకు, ముస్లింల నహాయార్థము, వారిఅంతర్గతమును శుభ్రపరచు ఉద్దేశము తో ప్రపంచమునకు పంపెను. ఇస్లాం రక్షకుడైన అల్లాహ్ నేను శాశ్వతముగా ఖురాన్ బోధను రక్షింతునని, దానిని కాంతిహీనముగా, ప్రకాశము లేనిదిగా మారనివ్వనని వాగ్దానము చేసిన, ఆ అల్లాహ్ ఈ అంధాకారము నుంచి, ఈ అంతర్గత, బాహ్య ఉపద్రవములు, పీడనములను చూచి కూడ మౌనము వహించి తమ పవిత్ర సందేశము లో చేసిన వాగ్దానమును మైమరిచి యుండినచో ఆశ్చర్యపడవలసియుండెను. ఈ పవిత్ర ప్రవక్త స్పష్టమైన ఈ భవిష్యవాణి "ప్రతి శతాబ్దపు అంతములో ఈ ధర్మమును పునరుద్ధరించుటకు అల్లాహ్ ఒక దాసున్ని పుట్టించును" పూర్తి కానిచో ఆశ్చర్య పడవలసియుండె నని మరోసారి ప్రకటింతును.

కనుక ఆశ్చర్యపడే బదులు వేల కృతజ్ఞతలు తెలుపుచు విశ్వాసము, నమ్మకమును పెంచుకోవలసిన సమయమిది. ఎందుకనగా అల్లాహ్ తమ దయానుగ్రహముతో తమ వాగ్దానమును పూర్తి చేసెను. తమ ప్రవక్త భవిష్యవాణి పూర్తి కావటంలో ఒక నిమిషపు వ్యత్యాసము కూడ రానివ్వలేదు. కేవలము భవిష్యవాణిని పూర్తి చేసి చూపించుటయే గాక భవిష్యత్తులో వేల భవిష్యవాణుల, మహాత్యముల ద్వారములు తెరచివేసెను. మీరు విశ్వాసులే అయినచో కృతజ్ఞతలు తెలుపుము. కృతజ్ఞతా సాష్టాంగముతో నరించుము. ఎందుకనగా ఆ కాలము కొరకు నిరీక్షించుచు మీ పూర్వీకులు, తాతముత్తాతలు దివంగతులైరి. అసంఖ్యాక ఆత్మలు ఆకోరికలోనే పయనమైనవి. ఆ సమయము మీరు పొందిరి, మరిప్పుడు దానిని ఆచరించుట, చేయక పోవుట, దాని నుండి లాభము పొందుట, పొందకపోవుట మీ చేతులలో నున్నదని. దీనిని నేను పదే పదే ప్రకటింతును, దీనిని వెలువరించుటకు నేను వెనుకాడను. అదేమనగా సమయానుకూలంగా మానవుల సంస్కరణ కొరకు ధర్మమును హృదయాలలో పునరుద్ధరించుటకు పంపబడినవాడను నేనే.

అల్లాహ్ దాసుడు కలీముల్లాహ్ తరువాత పంపబడిన వ్యక్తి వలె నేనే పంపబడితిని. అతని ఆత్మ హీరోడీస్ ప్రభుత్వ కాలము నందు చాలా కష్టములకు గురై ఆకాశము వైపు లేపబడెను. వాస్తవమునకు అందరికంటే మొదటి వాడు, సందేశహరుల నాయకుడు ఇతర క్రూరులను సంహారించుటకు వచ్చెను. అతనిని గూర్చి ఇట్లనబడెను. **ఇన్నా అర్సల్నా ఇలైకుం రసూలన్ షాహిదన్ అలైకుమ్ కమా అర్సల్నా ఇలా ఫిర్ఔన రసూలా** (ముజమ్మిల్:16). కనుక తన కార్యములలో మొదటి కలీం పోలికలు గలవాడై అతని కంటే గొప్ప అంతస్తు కలిగియుండెను అతనితో కూడ ఒక మసీహ్ పోలికలు గల వాని వాగ్దానమివ్వబడెను. మసీహ్ పోలికలు గలవాడు సామర్థ్యము, స్వభావము, గుణము మరియమ్మ కుమారుడు మసీహ్ కాలము వరకున్న వ్యవధి సమీపములోనే అనగా పదునాలుగవ శతాబ్దములో ఆకాశము నుండి దిగెను. ఆ దిగుట ఆధ్యాత్మికముగా నుండెను. పరిపూర్ణంగా పైకి పోయిన తరువాత అల్లాహ్ మానవుల సంస్కరణ కొరకు దిగునట్లుండెను. మొత్తము విషయములలో ఆ కాలమును పోలియున్న కాలము నందు అనగా మరియమ్మ కుమారుడైన మసీహ్ దిగు కాలములోనే దిగెను. ఎందుకనగా గ్రహించు వారికి చిహ్నముగా నుండుటకు దిగెను. కనుక అల్లాహ్‌తో పోట్లాడు వానిగా కాకుండ ప్రతివాడు అతనిని తొందరపాటుగా నిరాకరించరాదు. లేనిచో అల్లాహ్‌తో జగడ మాడువానిగా అగును.

చీకటి తలంపులు, తమ పురాతన భావాలపై స్థిరపడిన ప్రపంచ వాసులు దీనిని అంగీకరించరు. కాని వారి తప్పిదమును వారికి తెలియ చేయు కాలము చాలా నమీపములో వచ్చును."ప్రపంచమునకు ఒక భయమును పుట్టించువాడొచ్చెను కాని ప్రపంచము అతనిని అంగీకరించలేదు. కాని అల్లాహ్ అతనిని అంగీకరించును. చాలా బలవంతమైన దాడులతో అతని సత్యమును బహిర్గతము చేయును." ఇది మానవ పలుకులు గావు, అల్లాహ్ దివ్య బోధ, వైభవోపేతమైన దేవుని పలుకులు. ఆ దాడుల రోజులు సమీపములో నున్నవని నా నమ్మకము. కాని ఈ దాడులు ఖడ్గము, గొడ్డలితో గావు, ఖడ్గములు తుపాకుల అవసరమురాదు. ఆధ్యాత్మిక ఆయుధాలతో అల్లాహ్ సహాయము అవతరించును. యూదులతో కఠినముగా యుద్ధమగును. వారెవరు? సామూహికముగా యూదుల అడుగుజాడలను అనుసరించు వారందరిని ఆకాశపు అల్లాహ్ ఖడ్గము రెండు తునుకలుగా చేసివేయును. యూదుల గుణములను రూపు మాపును. సత్యమును దాచు, అబద్దీకరించు, ప్రపంచమును మోహించు, ధర్మజ్ఞానము లేని ప్రతి ఒక్కడు గట్టి ప్రమాణపు ఖడ్గముతో సంహారించబడును. సత్యము జయించును. పూర్వమున్న తళతళలాడు ప్రకాశవంతమైన రోజు మరళ ఇస్లాం కొరకు వచ్చును. పూర్వము తళతళలాడు సూర్యుడు మరల తమ ప్రకాశమును వెదజల్లును. కాని ఇప్పుడే ఇట్లు జరుగదు. కష్టము, ప్రబల ప్రయత్నము వలన మన ప్రాణములు. రక్తసిక్తములై మన సర్వసుఖములను మనము అతని అవతరణ కొరకు వీడమో, ఇస్లాం గౌరవము కొరకు సర్వ అవమానములు భరించ నంతవరకు ఆకాశము ఆదినమును ఆపును. ఇస్లాం జీవితము మనతో ఒక పరిహారమడుగు చున్నది. అదేమిటి? అదే మార్గమున మన మరణము. ఈ మరణము పైననే ఇస్లాం జీవితము, ముస్లింల జీవితము, సజీవ అల్లాహ్ కాంతి తేజము ఆధారపడియున్నది. దీని మరో నామమే ఇస్లాం. ఈ ఇస్లాం నే బ్రతికించుటకు అల్లాహ్ కోరెను.

(ఫతహ్ ఇస్లాం ,రుహాని ఖజాయిన్, సంపుటి 3, పుట; 6-11)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### దరూద్ ప్రాముఖ్యత

అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి: మీలో ఏ వ్యక్తి అయినా నాపై సలాంను పంపినచో దానికి బదులిచ్చుటకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపించును. ఫలితముగా నేను సలాంకు సమాధానం ఇచ్చెదను. (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సలాంను పంపినచో ఆ సలాంకు ప్రతిఫలం ఏమి లభించుననగా హుజూర్ (స) స్వయముగా సలాంకు సమాధానం ఇచ్చుటకు వచ్చినంత ప్రతిఫలం లభించును)

**(అబూదావూద్, కితాబుల్ మనానిక్, బాబ్ జియారతుల్ ఖుబూర్)**

హజ్రత్ క ఆబ్ (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్యలో కూర్చోని ఉండగా మేము ఓ దైవ ప్రవక్తా! మీకు ఏ విధముగా సలాంలు చేయువలనో ఆ విధానం మాకు తెలియును, కాని మీ వరకు దరూద్ ఏ విధముగా చేరవేయువలనో మాకు తెలియదని ప్రశ్నించితిమి. అందుకు వారు (స) మీరు నాపై ఈ విధముగా దురూద్ పంపుమని తెల్పిరి. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్‌పై, ముహమ్మద్ సంతానంపై దురూద్ పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం సంతానంపై దురూద్ పంపినావో. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్ పై, ముహమ్మద్ సంతానంపై శుభములను పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం సంతానంపై శుభములను పంపినావో. నీవు స్తోత్రములు గలవాడవు, గొప్ప వంతుడవు.

**( ముస్లిం కితాబు స్వాలాత్, బాబ్ స్వాలాత్ అలన్నబి, బుఖారి)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

ప్రశ్న: ఒక అహ్మది వఖ్ఫే నౌ విద్యార్థి జమాఅత్‌కు ఏ విధముగా ప్రయోజనం చేకూర్చగలడు?. (ఒక యువ వఖ్ఫే నౌ ప్రశ్నించెను.)

సమాధానం: వౌఖ్ఫే నౌ అనగా మీరు జన్మించక ముందే మీ తల్లిదండ్రులు మిమ్ము జమాఅత్‌కు అంకితం చేసారు. మీ జననం కన్న ముందే నాకు పుట్టబోయే సంతానాన్ని ధార్మిక సేవకు అంకితం చేయుదునని మీ తల్లి తమ సమ్మతిని తెల్పుచు దుఆ చేసినది. ధార్మిక సేవ ఏవిధముగా చేయవచ్చును? అనునది నేటి ప్రశ్న. ధర్మము అంటే ఏమిటో మనకు తెలిసినప్పుడే మనము ధార్మిక సేవ చేయగలము. మనము ఎవరము?. మనము ముసల్మాము. ముసల్మానులకు ధార్మిక మార్గదర్శకం ఎక్కడ దొరకుతుంది?. పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా దొరుకుతుంది. అన్నింటికన్న ముందు వఖ్ఫే నౌ బాలబాలికలకు దేవుడే ఒక్కడే అనే విషయం తెలియాలి. అతడు సర్వ శక్తిమంతుడు. అతనినే ఆరాధించమని మనలను ఆదేశించెను. అందుకే వఖ్ఫే నౌ విద్యార్థులు క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పవలెను. అల్లాహ్ తాలా నమాజ్‌లు సల్పమని, అతనినే విశ్వసించవలెనని ఆదేశించినాడు. అందుకే నమాజ్‌లు సల్పుచూ నమాజ్‌ల హక్కులను చెల్లించవలెను. ఒకవేళ నవాఫిల్ చదువే అవకాశం లభించినచో నవాఫిల్‌ను కూడ సలుపవలెను. ఓ అల్లాహ్! మాపై నీ ప్రేమాభిమానాలను కురిపించుము. మరియు నీ ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొను భాగ్యమును మాకు ప్రసాదించుమని అల్లాహ్ తాలాతో దుఆ చేయవలెను. అల్లాహ్ తాలా ఆదేశానుసారం నడుచుకోవడమనగా ఏమిటి?. పవిత్ర ఖుర్‌ఆన్ మనకు మార్గదర్శకం. అందులో అనేక ఆదేశాలు గలవు. అల్లాహ్ తాలాను ఆరాధించడమే గాకా మానవ సేవా కార్యక్రమాలు చేయుచూ జీవితం కొనసాగించాలి. అబద్దము ఆడకూడదు. న్యాయబద్దముగా నడుచుకోవాలి. న్యాయబద్దత కూడ ఎంతగా పాటించ వలెననగా ఒకరి పక్షములో న్యాయబద్ధతతో కూడిన సాక్ష్యము ఇవ్వదలచి వచ్చినచో ధైర్యముగా సాక్ష్యమివ్వవలెను.

ఒకవేళ మీ సోదరుడుగాని, మీ సమీప బంధువు గాని ఏదేని తప్పుచేసినప్పుడు, ఆ సమయంలో నీవు కూడ అక్కడే ఉన్నచో, జరిగిన సంఘటనను గూర్చి ప్రశ్నించినప్పుడు, అతడు నీ బంధువని లేదా సోదరుడని భావించి నాకు ఏమి తెలియదని తెల్పినచో అది తప్పుడు చర్య అనబడుతుంది. లేదా ఆ ఘటణను గూర్చి నీవే అనవసరముగా ఎవరు ప్రశ్నించకున్న ప్రచారం చేసినచో అది కూడ పొరపాటు గానే భావించబడుతుంది. ఒకవేళ నిన్ను సాక్ష్యం కోసం పిలిచినప్పుడు అక్కడ సత్యమును తెల్పుమును. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఇంకా అనేక ఇతర ఆదేశాలు కూడ ఇవ్వడం జరిగింది. వఖ్ఫే నౌ అనునది కేవలం ఒక టైటిల్ కాదు. ధార్మిక సేవ చేయాలనే ఒక కుతూహలం కూడ ఉండాలి. మీరు చదువే చదువు వలన జమాఅత్‌కు ప్రయోజనం చేకూరే అవకాశం ఎదురైనప్పుడు మీ వఖ్ఫ్‌ను కాపాడుకుంటూ జమాఅత్‌కు సేవలందించమని మిమ్ము పిలువడం జరుగుతుంది. ఒకవేళ అవసరం లేనిచో ప్రస్తుతం మీరు మీ పని చేసుకొండని అనుమతినివ్వడం జరుగుతుంది. కాని అట్టి పరిస్థితులలో కూడ ఒక వఖ్ఫే నౌ యువకుడు తన ప్రథమ కర్తవ్యము ధార్మికసేవచేయుడమేనని భావించుకోవాలి. అందుకోసం అతడు అన్ని చోట్ల తన సత్ప్రవర్తనను ప్రదర్శించాలి. అతడు తన ధార్మిక బోధనల కనుగుణముగా జీవితంను కొనసాగించాలి. ఆ తరువాత మరొక వఖ్ఫే నౌ విద్యార్థి ఈ విధముగా ప్రశ్నించెను.

ప్రశ్న: ఇషా నమాజ్‌లో ఒకవేళ మూడు రకాతులు పూర్తి అయి కేవలం చివరి రకాతు దొరకినచో ఆ మూడు రకాతులను చదువుటకు రెండు విధానాలు గలవు, ఒకటి: మొదటి రకాతులో నిలబడాలి, రెండవ రకాతులో కూర్చోవాలి, మూడవ రకాతుల్ సలాం తిప్పాలి.

సమాధానం: అందుకు హుజూర్ అన్వర్ గారు ఆ విద్యార్థితో నీవే ప్రశ్నించి, నీవే సమాధానం చెప్పుచున్నావు. ఒకవేళ నీకు మూడు రకాతులు చేజారి పోయినచో, ముందుగా మొదటి రకాతులో నిలబడి సూరయే ఫాతిహా పఠించుము, ఆ తరువాత ఏదేని సూరాను చదువుము, ఆ తరువాత కూర్చొనుము. ఆ తరువాత నిలబడి మిగితా రెండు రకాతులు పూర్తి చేయుము. ఆ తరువాత సలాం తిప్పుము.

ప్రశ్న : రాబోవు కాలంలో అహ్మదీయులు ప్రధానమంత్రులు అయినచో వారి రాజకీయ వ్యవహారములో ఖిలాఫత్ పాత్ర ఎంత వరకు ఉంటుంది.?

సమాధానం: అనేక జాతుల వారు ఇస్లాం ధర్మమును స్వీకరించినప్పుడు కొందరు ఆఫ్రికన్లు, మరి కొందరు యురోపియన్లు మరి కొందరు ఆసియా ఖండాలకు చెందిన వివిధ దేశీయులై యుండవచ్చును. వారి రాచరిక వ్యవస్థ విషయంలో మాత్రం వారు తమ కార్యకలాపాలు కొనసాగించెదరు. కాని ధార్మిక విషయంలో మార్గదర్శకం పొందుటకు మాత్రం వారు ఖిలాఫత్ వ్యవస్థతో మార్గదర్శనం పొందెదరు. ఈ విషయంను గూర్చి కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఆదేశాలు గలవు. ఈ ఇలాంటి ఒక రోజు తప్పక వచ్చునని అల్లాహ్ తాలాకు కూడ తెలుసు. అందుకోసమే అల్లాహ్ తాలా న్యాయబద్ధముగా పరిపాలన సాగించమని తమపై ప్రజలు పెట్టుకున్న విశ్వాసాన్ని నెలబెట్టుకొనుమని రాజకీయ పాలను గూర్చి కూడ మార్గదర్శకం చేసినాడు. ఒకవేళ ఒక రాజ్యం మరో రాజ్యంపై దౌర్జన్యము చేసినచో, ఒక అహ్మదియ్య ప్రభుత్వం మరో అహ్మదియ్య ప్రభుత్వంపై దాడిచేసినచో, పైగా నేను ఖిలాఫత్ ఆదేశాలను కూడ పట్టించుకోనని మొండి వైఖరి ప్రదర్శించినచో, ఆ సమయంలో ఇతర ముస్లిం ప్రభుత్వాలు ఏకమై ఆ ప్రభుత్వం చేయుచున్న దౌర్జన్యాలను అరికట్టుటకు ప్రయత్నించాలి. ఒకవేళ ఆ ప్రభుత్వం దౌర్జన్యం నుండి వెనుకకు తగ్గినచో న్యాయ బద్ధముగా వ్యవహారించాలి. ఒక స్థాయి వరకు వారికి ఆధ్యాత్మిక మార్గదర్శకం ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా లభిస్తుంది. మరి కొంత స్థాయి వరకు ఆ ప్రభుత్వాలు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు అనుగుణముగా వర్తమాన ఖలీఫా గారి ఆదేశాలను శిరసా వహించాలి. ఇతర ప్రభుత్వాలు ఏకమై దౌర్జన్యమును అరికట్టుటకు ప్రయత్నించాలి. ఫలితముగా దౌర్జన్యము చేయు దేశానికి శిక్ష కూడ లభించినట్లు అవుతుంది.

ప్రశ్న: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బరాహీనే అహ్మదియ్యకు చెందిన 50 భాగాలను రచించెదనని ప్రకటణ చేసెను, కాని కేవలం 5 భాగాలే రచించిరని అహ్మదియ్యేతరులు ఆరోపణలు చేస్తుంటారు.

సమాధానం: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ఆరోపణలకు సమాధానం కూడ ఇచ్చిరి. వారు (అ) మొదటి నాలుగు భాగాలు రచించిన పిదప అల్లాహ్ తాలా పదే పదే వరుసగా వారి(అ)పై నీవే మసీహ్ మౌవూద్ వని సువార్త వాణి అందించెను. ఆ తరువాత వారు (అ) అల్లాహ్ తాలాతో మార్గదర్శకం పొందుచూ సమయాను కూలంముగా అనేక పుస్తకాలను వ్రాసిరి. ఆ తరువాత సమయాను కూలంగా ఇతరులతో సంవాదనలు కొనసాగాయి. అందుకు వారు (అ) ఆ సంవాదనల దృష్ట్యా పుస్తకాలు వ్రాసిరి. ఈ విధముగా వారు 83 నుండి 84 వరకు పుస్తకములు వ్రాసిరి. అరబి మరియు ఉర్దూ భాషలలో కూడ వారు వ్రాసిరి. బరహీనే అహ్మదియ్య నాలుగు భాగాలను వారు 1881 నుండి సుమారు మూడు, నాలుగు సంవత్సరాల వ్యవధిలో వ్రాసిరి. వారు మసీహ్ మౌవూద్ గా ప్రకటణ చేయని కాలంలో మరి కొన్ని భాగాలు వ్రాసెదనని ప్రకటించిరి. అప్పటి వరకు అల్లాహ్ వారి (అ) కి మసీహ్ మౌవూద్ స్థాయిని కల్పించలేదు. కాని మసీహ్ మౌవూద్ స్థాయి వారికి అల్లాహ్ తాలా కల్పించినప్పుడు అల్లాహ్ తాలాయే స్వయముగా వారి (అ) కి మార్గదర్శనం చేస్తూ ఫలాన అంశంపై పుస్తకము వ్రాయమని సూచించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి: నా దృష్టిలో నేను ఏయే అంశాలపై పుస్తకాలు వ్రాయదలచుకున్నానో ఆయా అంశాలన్నియు ఈ నాలుగు భాగాలలోనే సంక్షిప్తముగా పొందుపర్చబడినవి. ఆ తరువాత 1905వ సం॥లో బరహీనే అహ్మదియ్య 5 భాగం వ్రాయబడినది. ఈ విషయమును వారు (అ) మరల ప్రస్తావిస్తూ ఈ విధముగా తెల్పిరి: నేను వ్రాసిన అంశాలు ఎంత గొప్ప అంశాలనగా వాటిని విపులికరించి వ్రాసినచో ఒక భాగంలోని అంశాలను 10 పుస్తకాలుగా వ్రాయవచ్చును. కావున అంశాల వారిగా చూసినచో ఈ 5 భాగాలే 50 భాగాలకు సమానం అని తెలుపుచున్నాను. ఈ పుస్తక రచనలలో గల అంతర్యమేమనగా క్రైస్తవ ధర్మమునకు దీటుగా ఇస్లాం ఘనతను ప్రపంచానికి తెలియజేయడమే. కావున ఆ లక్ష్యమును వారు తమ ఇతర రచనల ద్వారా, కర పత్రముల ద్వారా పూర్తి చేసిరి. తెలియ పర్చవలసిన అంశాలను వారు తెలియ పర్చిరి. 50కి బదులు 85 వరకు పుస్తకాలు వ్రాసిరి. ఇస్లాంకు అనుకూలము గా వ్రాయవలసిన అంశాలను వారు(అ) వాసిరి. అలాంటప్పుడు అవి 5 అయినా లేక 50 అయినా నష్టము ఏమి ఉంది. అంశాలు అన్ని వ్రాసారా? లేదా? అనేది ప్రశ్న, కాని వారు అన్ని అంశాలను వాటిలోనే పొందుపర్చిరి.

ప్రశ్న: నమాజ్ సల్పుచున్నప్పుడు అప్పుడప్పుడు ఏకాగ్రత తప్పుకుంటుంది.

సమాధానం: ఒకవేళ నీ ఏకాగ్రత అప్పుడప్పుడే తప్పుచున్నచో నీవు చాలా ఉత్తముడవు, మాషా అల్లాహ్!. ఇందుకు చింతించవలసిన అవసరం ఏమియు లేదు?. కాని నీవు నమాజ్ కోసం నిలబడినప్పుడల్లా టి.విలో ఫలానా ప్రోగ్రాం వస్తుంది, నేను వెళ్లి చూడాలి, గత భాగంలో ఎంత వరకు వచ్చింది. లేదా కంప్యూటర్ ద్వారా నేను ఫలాన పని చేయవలసి యుండెను. లేదా అనవసరపు ఆలోచనలు వచ్చినచో ఇది మంచి పద్ధతి కాదు. కాని అప్పుడప్పుడు ఇలాంటి ఆలోచనలు వచ్చినచో (8వ పేజిలో )

# జుమా ప్రసంగము

ప్రస్తుత రోజులలో అనేక దేశాలలో జమాఅత్ పరంగా మజ్లిస్ షూరఅ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కొన్ని దేశాలలో నిర్వహించారు. మరికొన్ని దేశాలలో ఈ వారంలోగా నిర్వహించబోతున్నారు. మిగిలిన దేశాలలో వచ్చే వారంలో నిర్వహించనున్నారు. నేటి నుండి జర్మనీలో నిర్వహిస్తున్నారు. జర్మనీతో పాటు మరికొన్ని దేశాలలో కూడ నిర్వహిస్తున్నారు.

మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయా సలహాలు సంప్రదింపులకు మినహాయింపు గలవారైనను హుజూర్ (స) తమ సమాజం ముందు ఆదర్శంకోసం మరియు తన సమాజం ఎల్లప్పుడు అల్లాహ్ తాలా కరుణను పొందాలని, ఎల్లప్పుడు సన్మార్గం మరియు మార్గదర్శకత్వపు మార్గాలలో నడవాలని, అవమానాల నుండి కాపాడబడాలని హుజూర్ (స) సలహాలు సేకరించేవారు.

అల్లాహ్ తాలా మన మనస్సు స్థితిని బాగుగా ఎరుగును. మనం చేసే ప్రతి పనిని చూస్తుంటాడు. ఒకవేళ నేను అతని ప్రీతిని దృష్టియందుంచుకొని పని చేయనిచో అల్లాహ్ తాలాఆ కోపానికి ఎక్కడ గురి అవుతానోఅనే భయం ఉండాలి. అదే విధముగా ఎక్కడ షూరఅ కార్యక్రమాలు ముగిసాయో అయా ప్రాంతాల సభ్యులు తమ నడవడిక మరియు తమ ఆధ్యాత్మిక స్థితిగతులపై దృష్టినిసారిస్తూ నడుచుకుంటామని వాగ్దానం చేస్తూ వారు తమ హక్కులను నెరవేర్చవచ్చును.

కొన్ని సార్లు అభిప్రాయాన్ని వ్యక్త పర్చువారు ఉపయోగించే పదాల వలన సభ్యులు గాని, షూరఅను కొనసాగిస్తున్న అమీర్ లేదా సదర్ గాని ఈ సభ్యుడు తమను పరోక్షముగా లేదా ప్రత్యక్షముగా మాకు వ్యతిరేకముగా మాట్లాడుతున్నాడు అని భావించుకుంటారు. అందువలన ఆ కార్యక్రమానికి అధ్యక్షులైనందున అలాంటి సభ్యులను మందలిస్తూ వారిని అడ్డుకోవడం జరుగుతుంది. అసహనాన్ని ప్రదర్శించడం జరుగుతుంది. కావున అమీర్‌లు కూడ సహనాన్ని పాటించాలి.

కొన్ని జమాఅత్‌లు లేదా దేశాలు కూడ ఈ విధముగా పర్యవేక్షణలు జరపాలి. వాటి ద్వారా ప్రయోజనాలు చేకూరుతాయి. గత మూడు సంవత్సరాల క్రితం షూరఅలో తీసుకున్న నిర్ణయాలను ఏ స్థాయి మేరకు ఆచరించడం జరిగింది. ఆచరిస్తున్నారు అని తెలుసుకోవాలి. వాటిని గూర్చి త్రైమాసిక నివేధికను కేంద్ర కార్యాలయానికి పంపించాలి. అంతేగాని మేము ఈ ఆంశాన్ని గత మూడు సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టాము.కావున ఈ సంవత్సరం మరల ఇది ప్రవేశపెట్టబడదు అని చెప్పి ఖాళీగా కూర్చొకుండా మేము ఆయా ఆంశాలను ఆచరిస్తూ ఈ స్థాయి మేరకు మేము మా లక్ష్యాన్ని చేరుకున్నాము, ఇంకా ప్రయత్నిస్తున్నాము అని కేంద్రానికి నివేధికలను పంపించాలి.

ఎక్కడైతే పటిష్టమైన ప్రణాళిక అవసరం ఉన్నదో అక్కడ క్రీయశీలత ఆవశ్యకత అధికముగా ఉంటుంది. తమ తమ ప్రార్థనల ప్రామాణికాన్ని పొందవలసిన అవసరం ఉన్నది. ఒకవేళ పదవి దారులు మరియు షూరఅ ప్రతినిధులు తమ తమ ప్రార్థనల ప్రామాణికాలను మెరుగు పర్చుకొనుటకు కృషి చేసినచో, మస్జిద్‌లను జనావాసాలుగా తీర్చిదిద్దుటకు తమ నడవడికను ఆదర్శవంతముగా చూపినచో మస్జిద్‌లలో వచ్చేవారి సంఖ్య 3 నుండి 4 రెట్లు వరకు పెరుగుతుంది. ఇందుకోసం కూడ మనం పరిశీలనలు చేయాలి.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 19 మే 2023 ( 19 హిజ్రత్ 1402) హదీఖతుల్ మహ్దీ ఆల్టన్, హెంపషైర్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

فَبِمَا رَحْمَةٍ مِّنَ اللّٰهِ لِنْتَ لَهُمْ ۚ وَلَوْ كُنْتَ فَظًّا غَلِيْظَ الْقَلْبِ لَانْفَضُّوْا مِنْ حَوْلِكَ ۖ فَاعْفُ عَنْهُمْ وَاسْتَغْفِرْ لَهُمْ وَشَاوِرْهُمْ فِي الْاَمْرِ ۚ فَاِذَا عَزَمْتَ فَتَوَكَّلْ عَلَى اللّٰهِ ۗ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُتَوَكِّلِيْنَ

అనువాదం: అల్లాహ్ యొక్క ప్రత్యేక కరుణ వలన మీరు వారికోసం మృదు స్వభావులుగా మారిపోయారు. ఒకవేళ నీవు కఠిన మనస్థత్వం మరియు చీదరింపు వాడిగా మారిపోయినచో వారు తప్పకుండా నీ నుండి పారిపోయేవారు. కావున నీవు వారిని మన్నించుము, వారి క్షమాపణల కోసం దుఆలు చేయుము. ప్రతి ముఖ్యమైన పనిని ప్రారంభించునప్పుడు వారి నుండి సలహాలు సేకరించుము. ఆ తరువాత నీవు ఏదేని తీర్మాణం చేసినచో ఇక అల్లాహ్‌పైనే పూర్తి నమ్మకాన్ని కల్గియుండుము. నిశ్చయముగా నమ్మకాన్ని కల్గియుండువారిని అల్లాహ్ ప్రేమించును.

ప్రస్తుత రోజులలో అనేక దేశాలలో జమాఅత్ పరంగా మజ్లిస్ షూరఅ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కొన్ని దేశాలలో నిర్వహించారు. మరికొన్ని దేశాలలో ఈ వారంలోగా నిర్వహించబోతున్నారు. మిగిలిన దేశాలలో వచ్చే వారంలో నిర్వహించనున్నారు. నేటి నుండి జర్మనీలో నిర్వహిస్తున్నారు. జర్మనీతో పాటు మరికొన్ని దేశాలలో కూడ నిర్వహిస్తున్నారు. అదే విధముగా యు.కేకు చెందిన మజ్లిస్ షూరఅ వచ్చే వారంలో నిర్వహించనున్నారు. యు.కే తోపాటు మరికొన్ని దేశాలలో కూడ వచ్చేవారమే నిర్వహించనున్నారు.

షూరఅ యొక్క ప్రాధాన్యత మరియు జమాఅత్ ప్రతినిధుల బాధ్యతలను గూర్చి నేను గతంలోనే జుమా ప్రసంగాలలో ప్రస్తావించాను. కాని ఇప్పటికి కొన్ని సంవత్సరాలు గడిచాయి కనుక నేడు మరల అల్లాహ్ తాలా ఆదేశం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శం, జమాఅత్ సాంప్రదాయాలు, విధానాలు మొదలైన వాటిని గూర్చి ప్రస్తావించాలని భావించాను. షూరఅ కార్యక్రమాలు నిర్వహించబడిన దేశాల ప్రతినిధులు కూడ షూరఅ సభ్యుల బాధ్యతలకు చెందిన ఈ ఆంశాల ద్వార ప్రయోజనాన్ని పొందవచ్చును. షూరఅ సభ్యులు గుర్తుంచు కోవలసిన విషయమేమనగా, మజ్లిస్ షూరఅను గూర్చి సిఫారిస్సు చేసిన మరియు వర్తమాన ఖలీఫా గారి అమోదితమైన తీర్మాణాల తరువాతనే సభ్యుల బాధ్యతలు ప్రారంభమవుతాయి. కావున వాటిని నెరవేర్చడం మరియు తమ నడవడికను చూపడం ప్రతి షూరఅ సభ్యుని బాధ్యత.

మొత్తానికి ఆయా బాధ్యతలను గూర్చి ప్రస్తావించుటకు ముందు నేను పారాయణం చేసిన సూక్తి ఆధారముగా కొన్ని విషయాలను తెలుపదలిచాను. అంతేగాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శవంతమైన నడవడిక మరియు హుజూర్ (స) విధానాలను గూర్చి కూడ తెలియపర్చుతాను. అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేకమైన కరుణ వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజ సభ్యుల పట్ల మృదుస్వభావంను కల్గియున్నారు అనే విషయాన్ని బలపరచడంతో పాటు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కర్తవ్యాన్ని ముందుకు కొనసాగించు బాధ్యత కల్గినవారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిశ్యవాణుల ప్రకారం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యుడిగా అవతరించు మసీహ్ మౌవూద్ (అ) మరియు మహ్దియే మౌవూద్ (అ) లక్ష్యాన్ని నెరవేర్చు బాధ్యతను కల్గియున్నారు అనే విషయం వైపు అల్లాహ్ తాలా మనకు శ్రద్ధను

కల్పించాడు. ఆ కర్తవ్యాన్ని కూడ ప్రేమానురాగాలతో మరియు మృదు స్వభావంతో పూర్తి చేయవలెను.

అల్లాహ్ తాలా ఇలా తెలిపాడు. ఒకవేళ సున్నితత్వంతో మాట్లాడకపోయినచో, కఠినత్వంను ప్రదర్శించినచో, కోపగించుకున్నచో ఈ ప్రజలు దూరమైపోతారు. కావున అల్లాహ్ తాలా వారి మన్ననల కోసం మరియు క్షమాపణల కోసం దుఆ చేయమని ఆదేశించాడు. అంతేగాకా వారితో సలహాలు, సంప్రదింపులు జరుపమని కూడ సూచించాడు.

కావున ఈ విధానాలను మరియు బోధనలను అనుసరించి మజ్లిస్ షూరఅను నిర్వహించడం జరుగుతుంది. కాని ఈ మజ్లిస్ సలహాలు ఇచ్చునదే కాని తీర్మాణం చేయునది కాదని దీని పేరు ద్వారానే తెలుస్తుంది. అందుకే సలహాలు తీసుకున్న తరువాత వెలువడించే తీర్మాణాల విషయంలో నీవు అల్లాహ్‌పై పూర్తి నమ్మకాన్ని పెంచుకుంటూ ఆచరించుము అని తెల్పడం జరిగింది. అల్లాహ్‌పై పూర్తి నమ్మకం ఉన్నప్పుడే అల్లాహ్ తాలా దాని ఫలితాలలో కూడ అసంఖ్యామైన శుభములను అందిస్తాడు.

నమ్మకం యొక్క అత్యున్నతస్థాయికి చెందిన ఉదాహరణ మనకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో కనిపిస్తుంది. అనేక వ్యవహారాలలో అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రత్యక్షముగా మార్గదర్శకం చేసేవాడు. అయినా కూడ అల్లాహ్ తాలా యొక్క స్పష్టమైన ఆదేశాలు వెలువడిని కొన్ని వ్యవహారాలలో హుజూర్ (స) తప్పకుండా సలహాలు సంప్రదింపులు సేకరించేవారు కావున పదవి దారులు జమాఅత్ సభ్యులతో ఎలా వ్యవహరించాలి? మనం పరస్పరం సలహాలు సంప్రదింపులతో పని చేయాలనే విషయాన్ని అల్లాహ్ తాలా యొక్క ఆదేశాలు మరియు హుజూర్ (స) గారి ఆచరణలు మనకు స్పష్టముగా తెల్పుతు న్నాయి.

అహ్మదియ్య జమాఅత్‌కు అల్లాహ్ తాలా ఖిలాఫత్ అనే అనుగ్రహాన్ని అనుగ్రహించి అల్లాహ్ గొప్ప ఉపకారం చేశాడు. అందుకే వర్తమాన ఖలీఫాలు కూడ అల్లాహ్ తాలా ఆదేశాలు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయం మేరకు ప్రపంచంలో వ్యాప్తి చెందినటువంటి జమాఅత్‌ల నుండి అక్కడి పరిస్థితులకు అనుగుణముగా సలహాలు సంప్రదింపులు జరుపుతుంటారు.

ఒకవేళ అల్లాహ్ తాలా కోరుకున్నచో అన్ని వ్యవహారాలలో అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మార్గదర్శకం చేసేవాడనే విషయంలో ఎలాంటి సంకోచం లేదు. కాని కొన్ని వ్యవహారాలలో సలహాలు సంప్రదింపులు జరపాలని అల్లాహ్ తాలా హుజూర్ (స)ను ఆదేశించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని వ్యవహారాలలో సలహాలు తీసుకోవడంను చూసినచో వాస్తవానికి వారు మనలను సన్మార్గంలో నడిపించడానికి మరియు పరస్పరం సహకరించుకుంటూ సలహాలు సంప్రదింపులు జరుపుకోవడానికే, సమాజంలో ఐక్యమత్యంను ఏర్పర్చడానికే అని తెలుస్తుంది. ఈ అంశంను గూర్చి ఒక హదీస్ ద్వారా ఇంకా స్పష్టత వస్తుంది. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. షావిరుహుం ఫిల్ అమ్‌రి అనే సూక్తి అవతరించినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నిజానికి అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఈ ఆదేశానికి మినహాయింపుగా ఉన్నప్పటికి అల్లాహ్ తాలా ఈ ఆదేశం ను నా సమాజం కోసం ఒక కరుణాప్రదాయినిగా చేశాడు. కావున వీరిలో నుండి ఎవరు సలహాలు సంప్రదింపులు జరిపినా కూడ వారు సన్మార్గం మరియు మార్గదర్శకత్వం పొందకుండా ఉండలేరు. సలహాలు సంప్రదింపులు జరుపని వారు అవమానంనకు గురి కాకుండా ఉండలేరు. (అల్ జామిఅ షఅబుల్ ఈమాన్, సంపుటి 10, పుట 41 హీస్ 7136 ప్రచురణ మక్తబతు ర్రిషాద్ నాష్రూన్ రియాజ్ 2003)

మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయా సలహాలు సంప్రదింపులకు మినహాయింపు గలవారైనను హుజూర్ (స) తమ సమాజం ముందు ఆదర్శంకోసం మరియు తన సమాజం ఎల్లప్పుడు అల్లాహ్ తాలా కరుణను పొందాలని, ఎల్లప్పుడు సన్మార్గం మరియు మార్గదర్శకత్వపు మార్గాలలో నడవాలని, అవమానాల నుండి కాపాడబడాలని హుజూర్ (స) సలహాలు సేకరించేవారు.

అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేకమైన ఉపకారం వలన మనలో షూరఅ వ్యవస్థ కొనసాగుతుంది. కావున ప్రతి అహ్మదీయుడు సాధారణముగా, ప్రతి షూరఅ సభ్యుడు ప్రత్యేకముగా ఈ వ్యవస్థను గౌరవిస్తూ అల్లాహ్ తాలాకు ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెల్పుకోవలెను. అతడే మన కోసం సన్మార్గం మరియు మార్గదర్శకత్వపు మార్గాలను తెరిచినాడు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏయే సందర్భాలలో సలహాలు సేకరించారు, హుజూర్ (స) సలహాలు సేకరించు విధానం ఎలా ఉండేది?, అనే అంశాలను గూర్చి చారిత్రాత్మక ఆధారాలతో కొన్నింటిని మీ ముందు ప్రస్తావించెదను. ఆ విధానాలనే ఖులఫాయే రాషిదీన్‌లు కొనసాగించారు. ఆ తరువాత నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారు కూడా విధానమునే అనుసరించారు.

సాధారణముగా సలహాలు సేకరించడానికి మూడు విధానాలు మనకు కనిపిస్తున్నాయి. మొదటి విధానం ఏమిటనగా, ఏదేని విషయంలో తప్పకుండా సలహాలు సేకరించాలని భావించినప్పుడు ప్రజలు ఏకం కావాలని ఒక వ్యక్తితో చాటింపు వేయించేవారు. ప్రజలు ఏకమైన తరువాత వారి నుండి అభిప్రాయాలను సేకరించేవారు. వచ్చిన సలహాలకు అనుగుణంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం లేదా వర్తమాన ఖలీఫాలు తీర్మాణం చేసేవారు. అనగా వారి సలహాలు సేకరించిన తరువాత మేము ఈ తీర్మాణం చేశాము. కావున ఈ విధముగా ఆచరించ వలెను అని అర్థం. ఆ కాలంలో నాయకత్వ వ్యవస్థ కొనసాగేది. అందుకే ఆ తెగలకు చెందిన ప్రజలు ఏకమయ్యేవారు. కాని అభిప్రాయాన్ని మాత్రం ఆ తెగకు చెందిన నాయకుడే గాని, అనుభవజ్ఞుడే గాని ఇచ్చేవాడు. వారందరికి ఒక ప్రతినిధి ఉండేవాడు. ప్రజలు అతని మాటను మనస్పూర్తిగా అంగీకరించేవారు. అనగా మా నాయకుడు లేదా మా కుల పెద్ద మా తరుపున అభిప్రాయాన్ని వ్యక్తపర్చగలడు అని సంతోషించేవారు. అంతేగాకా ఆ సమయంలో వారి సాంప్రదాయాలకు భిన్నముగా ఎవరైన అత్యుత్సాహంను ప్రదర్శిస్తూ తన అభిప్రాయాన్ని వ్యక్తపర్చుటకు ప్రయత్నించినచో మీ నాయకుడిని ముందు వచ్చి తన అభిప్రాయాన్ని తెల్పమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అట్టి వ్యక్తికి సూచించేవారు. నీ అభిప్రాయానికి ఎలాంటి ప్రాధాన్యత ఉండదు అని చెప్పేవారు. ఇదొక విధానం.

రెండవ విధానం ఏమిటనగా ఏయే వ్యక్తులను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యోగ్యులుగా భావించేవారో, ఆయా వ్యక్తులను పిలిపించేవారు, సాధారణంగా అందరిని పిలిపించేవారు కాదు, అలా కొంత మందితోనే హుజూర్ (స) సలహాలు సేకరించేవారు.

మూడవ విధానం ఏమిటనగా, ఏ వ్యవహారంలోనైతే ఇద్దరిని ఒకచోట ఏకం చేసి సలహాలు తీసుకోకూడదని ఆంc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భావించినచో ఆ వ్యవహారంలో హుజూర్ (స) ఒక్కొక్కరిగా పిలిపించి సలహాలు సేకరించేవారు. ముందుగా ఒకరిని పిలిచి సలహా తీసుకునేవారు, ఆ తరువాత రెండవ వ్యక్తిని పిలిచి సలహా తీసుకునేవారు. (ఖుత్బాతే షూరఅ, సంపుటి 1, పుట 6-7, మజ్లిస్ ముషావరత్ 1922) మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మూడు పద్ధతుల ద్వారా సలహాలు సేకరించేవారు. ఖులఫాయే రాషిదీన్‌లు కూడ ఆయా విధానాలకు అనుగుణముగానే సలహాలు తీసుకునేవారు. ముందుగా తెల్పినట్లుగా అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఇలా సలహాలు తీసుకోవడానికి మినహాయింపు గలవారని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. అయినా కూడ మనం చరిత్రను చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనేక సందర్భాలలో సలహాలు తీసుకున్నారని తెలుస్తుంది. ఇంకా చెప్పదలచినచో హుజూర్ (స) అనుచరులు (రజి) నుండి ఎక్కువగా సలహాలు తీసుకునేవారు. ఈ క్రమంలో హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మించి మరొకరు అనుచరుల నుండి సలహాలు సేకరించినవారు లేరు.

(సునన్ తిర్మిజి, అబువాబుల్ జిహాద్ బాబ్ మా జాఅ ఫిల్ మష్వరతు, హదీస్ 1714)

ఇవన్నియు ఎందుకు అనగా నేను ముందుగా తెల్పినట్లుగా ఒకవేళ అల్లాహ్ తాలా ప్రవక్తయే అల్లాహ్ తాలా నుండి ప్రత్యక్షముగా మార్గదర్శకత్వం పొందుతున్నప్పటికి, మీరు కూడ ఈ సలహాల ప్రాధాన్యతను అర్థం చేసుకొని సలహాలు తీసుకొనుటకు ఎక్కువగా ప్రయత్నించాలని తెల్పడమే దీని అంతర్యము. హుజూర్ (స) సలహాలు సేకరించిన సందర్భాలలో నుండి ఒక సందర్భాన్ని మీ ముందు ప్రస్తావించెదను. ఒక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను యమన్‌కు పంపించాలని నిర్ణయించుకున్నప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనేక మంది అనుచరుల నుండి సలహాలు తీసుకున్నారు. ఆయా అనుచరులలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు, ఉమర్ రజియల్లాహు అన్‌హు, ఉస్మాన్ రజియల్లాహ్ అన్‌హు, తల్హా రజియల్లాహ్ అన్‌హు, జుబైర్ రజియల్లాహ్ తాలా అన్‌హు వంటి గొప్ప గొప్ప అనుచరులు ఉన్నారు.

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా విన్నవించుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ మా నుండి సలహాలు సేకరించనిచో మేము కూడ మాట్లాడకపోయేవారము. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏయే ఏయే అంశాలలో నాకు దైవవాణి ద్వారా ఏదేని విషయం తెలియ జేయడం జరుగదో ఆయా విషయంలో నేను మీలాంటి వాడినే.

ఏయే అంశాలలో నాకు దైవవాణి ద్వారా విషయం తెల్పబడదో ఆయా విషయాలలో నేను మీ వలే వ్యహరిస్తాను. మాఅజ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆకాంక్ష (అనగా నాకు సలహా ఇవ్వండి ) మేరకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సలహాలు సేకరిస్తున్నారు. ఆ క్రమంలో ప్రతి ఒక్కరు తమ తమ అభిప్రాయాలను తెల్పుచున్నారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. మాఅజ్ నీవు కూడ సలహా ఇవ్వుము. నీ సలహా ఏమిటో చెప్పుము. అందుకు నేను హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి అభిప్రాయమే నా అభిప్రాయం కూడ అని సమాధానం ఇచ్చాను.

(అల్ ముఅజముల్ కబీర్ లిత్త్రబానీ, సంపుటి 20, పుట 67, హదీస్ 124, ప్రచురణ దారుల్ అహ్యా అత్తారసుల్ అరబి బెహ్‌రూత్)

కావున మిమ్ములను కూడ వారు సలహా అడిగారు. మొత్తానికి ఆం హజ్రత్ం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ అభిప్రాయం వారి ఔనత్యం, వారి ఘనతను, వారు సలహాలకు ఇస్తున్న ప్రాధాన్యతను మనకు తెల్పుచున్నది. అంతేగాక మనం ఎంతగా సలహాలకు ప్రాధాన్యతను ఇవ్వాలి అనే విషయాన్ని తెల్పుటలో మనకోసం హుజూర్ (స) ఒక ఆదర్శం. అనుచరుల విధానం మనకు నేర్పుగుణపాఠం ఏమిటనగా వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం మేరకు సలహాలు ఇచ్చేవారు. ఆ సమయంలో వారు తమ సామర్థ్యములకు మరియు అనుభవంకు అనుగుణముగా నిష్టాపరతను అవలంభిస్తూ సలహాలు ఇచ్చేవారు.

ఆ తరువాత మదీనాకు ప్రస్థానం జరిగిన తరువాత అవిశ్వాసులు ముసల్మానుల శాంతి, సామరస్యతలకు భంగం కల్గించుటకు ప్రయత్నించినప్పుడు వాటిని అడ్డుకోవడానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల నుండి సలహాలు సేకరించారు. అన్సార్ నాయకులకు కూడ ఆయా సలహాల కార్యక్రమములో భాగస్వాములను చేశారు. ముహాజిర్ నాయకులకు కూడ ఆయా సలహాల కార్యక్రమములో భాగస్వాములను చేశారు. ముహాజిర్ మరియు అన్సార్ నాయకుల సలహా మరియు అభీష్టం మేరకే హుజూర్ (స) బదర్ వైపు ముందుకు సాగారు. అన్సార్ నాయకులు ఆ సలహా కార్యక్రమములో ప్రదర్శించిన స్వచ్ఛత మరియు విధేయతను, చేసిన వాగ్దానాలను చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా సంతోషించారు, చాలా సంతృప్తిని వ్యక్తపరిచారు.

(సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స) సాహెబ్జాదాహ్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ ఎం.ఏ పుట 354-355)

ఎందుకనగా కేవలం సలహాలు మాత్రమే ఇవ్వకుండా వారు సలహాలకు అనుగుణముగా స్వయముగా ముందుగా నడుచుకుంటామని వాగ్దానం చేశారు.

ఒకవేళ ఆచరిస్తామనే వాగ్దానమే లేకుంటే, నిజానికి అందుకు అనుగుణముగా నడుచుకోక పోయినచో అలాంటి సలహా వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఆ తరువాత అనుచరులు బదర్ యుద్ధంలో ఎలాంటి స్వచ్ఛతను, విధేయతను, వినమ్రతను తమ ఆచరణాల ద్వారా ప్రదర్శించారో మనం వాటిని చూశాము. వారు సలహాలు ఇచ్చినపుడు తమ ప్రాణాలను అర్పించుటకు ముందుకు వచ్చారు. కావున మన షూరఅ సభ్యులు ఎక్కడెక్కడ ఉన్నారో వారందరు కూడ సలహాలు ఇచ్చిన తరువాత అందరి కంటే ముందుగా అందుకు అనుగుణముగా నడుచుకోవడానికి సిద్ధముగా ఉండాలని, మనం ఆయా సలహాలు తీర్మాణాలుగా అమోదించబడిన తరువాత వాటిని ఆచరించాలని, లేదా వర్తమాన ఖలీఫాలు తీసుకునే నిర్ణయాలకు అనుగుణముగా అందరి కంటే ముందుగా మనమే అందుకు అనుగుణముగా నడుచుకోవాలని, అందుకు అన్ని రకాల త్యాగాలు చేయాలనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

ఎప్పుడు తమరు తమ ఆరణాత్మక ఉదాహరణను నిలబెట్టుతారో అప్పుడే జమాఅత్ సభ్యులు కూడ సంతోషముగా వాటికి అనుగుణముగా ఆచరించుటకు అన్ని రకాల త్యాగాలకు తమను తాము అర్పించుకుంటారు. షూరఅ సభ్యులు ఎల్లప్పుడు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రతి అహ్మదీయుడు ఖిలాఫత్‌తో వినయంగా ఉంటానని, విధేయతను చూపిస్తానని వాగ్దానం చేశాడు. ఇందుకోసం అత్యున్నతమైన ఉదాహరణను పదవిదారులు మరియు షూరఅ సభ్యులు ఆచరించి చూపాలి. ఎందుకనగా మీరే ఈ వ్యవస్థకు చెందిన సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఆ వ్యవస్థయే ఖిలాఫత్ మరియు జమాఅత్ వ్యవస్థలకు సహాయ వ్యవస్థగా నిలుస్తుంది.

మరల ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయంను అనుసరిస్తూ ధార్మిక ప్రముఖ కర్యకలాపాలలో సమాజీకుల నుండి సలహాలు తీసుకొమ్మని వర్తమాన ఖలీఫా ఆదేశించబడిన చోట అక్కడే మృదుస్వభావంతో వ్యవహరించమని, దుఆలు చేయమని కూడ ఆదేశించడం జరిగింది. ఇలాంటి ఆదేశాలు ఏయే ప్రజల నుండి సలహాలు సేకరించడం జరుగుతుందో వారికి కూడ వర్తిస్తాయి. అనగా ఎల్లప్పుడు సద్బుద్ధితో నిష్టాపరత యొక్క అత్యున్నతమైన ప్రామాణికంను దృష్టియందుంచుకొని సలహాలు ఇవ్వాలి.

కావున సలహాలు ఇచ్చేవారికి కూడ ఇక్కడ చాలా పెద్ద బాధ్యతను అప్పగించడం జరిగింది. అనగా వారి నిష్టాపరత ఏ స్థాయికి చెందినచో వారు తమను తాముగా పరిశీలించుకోవాలి. హజ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హ్ గారి ఒక కథనము ఇలా గలదు. ఆ కథనము ఇంతగా మనకు తెల్పునదేమనగా, షావిరుహుం ఫుఖాహాఅ ల్ ఆబిదీన్ (కంజుల్ ఆమాల్, సంపుటి 3, పుట 411, హదీస్ 7191, ప్రచురణ మోఅస్సనతు రిసాలతు బెహ్‌రూత్ 1985). అనగా వివేకవంతులు మరియు దైవారాధకుల నుండి మాత్రమే సలహాలు సేకరించండి కాని అందరితో కాదు. ఇది ప్రతినిధుల ప్రామాణికం.

షూరఅకు ప్రతినిధులుగా ఎన్నుకోనబడేవారికి కూడ ఇందులో ఉపదేశం గలదు. మీలో నుండి వివేకవంతులను, ధార్మిక విజ్ఞానం పట్ల ఉత్తమ అవగాహన కల్గినవారిని మరియు దైవారాధనలలో కూడ ఉన్నత ప్రామాణికం గలవారిని ఎన్నుకోండి.

ఈ ప్రామాణికాన్ని దృష్టియందుంచుకొని ఏయే ప్రాంతాలలో ప్రతినిధులను ఎన్నుకుంటారో ఆయా ప్రతినిధుల అభిప్రాయంలో కూడ ఒక ప్రత్యేకమైన వ్యత్యాసం కనిపిస్తుండడాన్ని నేను గమనించాను. జమాఅత్ సభ్యులు సధాభిప్రాయంతో షూరఅ కోసం ప్రతినిధులను ఎన్నుకున్నపుడు వారు కూడ అట్టి సధాభిప్రాయాన్ని పూర్తి చేసి చూపడం కూడ ఆయా ప్రతినిధుల బాధ్యతయే. ఒకరోజు లేదా కొన్ని వారాలలోనే ఎవరు కూడ విజ్ఞానపరమైన ఉన్నత ప్రామాణికానికి మరియు ధార్మిక ఆంతర్యములను తెలుసుకొను స్థాయికి చేరుకోలేరు. కాని నిష్టాపరతను అవలంభిస్తూ అన్ని రకాల స్వప్రయోజనాల ప్రక్కన పెట్టి ఉత్తమమైన అభిప్రాయాన్ని మాత్రం వ్యక్తపర్చవచ్చును. అదే విధముగా అల్లాహ్ తాలా ముందు మోకరిల్లుతూ, అతని నుండే సహాన్ని అర్జిస్తూ, దుఆలు చేస్తూ ఏయే ప్రాంతాలలో షూరల కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయో ఆయా ప్రాంతపు ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తపర్చ వచ్చును. అంతేగాని ఏ ఉపన్యాసకుడి ఉపన్యాసంకు ప్రభావితమై గాని లేదా ఇతరులతో ఉన్నటు వంటి అనుబంధం, స్నేహం వలన గాని ఇతరుల అభిప్రాయమే తమ అభిప్రాయమని చెప్పకూడదు. ఇతరులకు భయపడిగాని, ఇతరులకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ గాని తమ అభిప్రాయాన్ని మార్చుకోకూడదు. కేవలం నిష్టాపరతను ముందుపెట్టుకొని జమాఅత్ స్వప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ అభిప్రాయాన్ని వ్యక్తపర్చినప్పుడే వారు తమ ప్రాతినిధ్యపు హక్కును నిజంగా చెల్లించిన వారగుదురు.

ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అల్లాహ్ తాలా మన మనస్సు స్థితిని బాగుగా ఎరుగును. మనం చేసే ప్రతి పనిని చూస్తుంటాడు. ఒకవేళ నేను అతని ప్రీతిని దృష్టియందుంచుకొని పని చేయనిచో అల్లాహ్ తాలాఅ కోపానికి ఎక్కడ గురి అవుతానోఅనే భయం ఉండాలి. అదే విధముగా ఎక్కడ షూరఅ కార్యక్రమాలు ముగిసాయో అయా ప్రాంతాల సభ్యులు తమ నడవడిక మరియు తమ ఆధ్యాత్మిక స్థితిగతులపై దృష్టినిసారిస్తూ నడుచుకుంటామని వాగ్దానం చేస్తూ వారు తమ హక్కులను నెరవేర్చవచ్చును. తీర్మాణం చేయబడేవి. తీర్మాణించబడేవి వాటిపై నిష్టాపరతతో నడుచుకుంటూ ఆచరిస్తూ పూర్తిచేయుటకు ప్రయత్నించవలెను.

మనం ఈ స్థితులను ఏర్పర్చుకున్నప్పుడే మనం అల్లాహ్ తాలా కరుణను పొందుగోరు వారము అవుతాము. అప్పుడే మన తీర్మాణంలో కూడ శుభములు కలుగుతాయి. లేనిచో మనం ఏకమవడం, తమ అభిప్రాయం వ్యక్తపర్చడం కోసం ఉత్సాహ భరితమైన ప్రసంగాలు చేయడం వంటివి నిష్టాపరత లేని ప్రాపంచిక అసెంబ్లీల వేదికలను పోలినట్లు ఉండును. అప్పుడు చేయబడే తీర్మాలు కొన్ని సార్లు సుగుణాలనే నాశనం చేయునవిగా మారిపోతాయి. పైగా అల్లాహ్ తాలా ఆదేశాలకు భిన్నమై ఉంటాయి. తమ పార్టీ ప్రయోజనాలనే దృష్టియందుంచుకోవడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో అలాంటి తీర్మాణాల ఫలితాలు కూడ చాలా

త్వరగా వెలువడుతుంటాయి. అవి శాంతి భద్రతలను నాశనం చేస్తాయి. మరి కొన్ని సార్లు ఆలస్యముగా ఫలితాలు వెలువడుతాయి. కాని వాటిలో శుభములు ఉండవు. మొత్తానికి అల్లాహ్ తాలా సృష్టిధర్మానికి మరియు ఆదేశాలకు భిన్నముగా ఉండే తీర్మాణాల వలన చివరికి జాతులకు జాతులే కనుమరుగైపోతాయి.

కావున ప్రాపంచీకుల స్థితులను చూసిన తరువాతనైన మనం మన పరిస్థితులను మెరుగు పర్చుకొనుటకు ప్రయత్నించాలి.

నేనుముందుగా తెల్పినట్లుగా షూరఅ సభ్యుల అభిప్రాయాలను వర్తమాన ఖలీఫా సన్నిధికి పంపించబడుతాయి. వర్తమాన ఖలీఫా గారి ఆదేశాల మేరకు మాత్రమే ఈ షూరఅ నిర్వహించబడుతుంది. కావున మనం గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మజ్లిస్ షూరఅ ఖిలాఫత్‌కు సహాయంగా నిలుచునట్టి వ్యవస్థ. ఈ కారణంగా జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థ తరువాత దీనికే అధిక ప్రాధాన్యత ఉన్నది. షూరఅ కోసం ఎన్నుకొనబడే ప్రతి సభ్యుడు ఒక సంవత్సరం కోసం సభ్యుడిగా కొనసాగుతాడు. కావున వారు కూడ తమ ఈ ప్రాధాన్యతను తాముగా గుర్తుంచుకోవాలి. షూరఅ యొక్క ఎజెండా మరియు సలహాల ద్వారానే వర్తమాన ఖలీఫాకు వివిధ దేశాలలో ఉన్నటు వంటి సమస్యలను గూర్చి తెలుస్తుంది. కావున వచ్చిన అభిప్రాయాల నుండి ఆయా సమస్యలకు పరిష్కారంగా ఒక ప్రణాళికను రూపొందించడం జరుగుతుంది. కొన్ని సమయాలలో కొన్ని అంశాలకు చెందిన సమస్యలకు పూర్తి పరిష్కారంను గూర్చి వివరించలేకపోతుంటారు. లేదా షూరఅ సభ్యుల దృష్టికి అవి రాకుండా పోతుంటాయి. కాని ఖలీఫా మాత్రం ఆయా అంశాలను కూడ ప్రణాళికలో చేర్చుతారు. కొన్ని చోట్ల నేను కూడ ఇలాంటి విధానాన్నే అనుసరిస్తుంటాను. మొత్తానికి షూరఅ సభ్యులందరికి ఈ విషయాలన్నింటిని గూర్చిన అవగాహన ఉండాలి. వారికి ఒక ప్రత్యేకత ఉంటుంది. కావున ఈ ప్రత్యేక కేవలం మూడు రోజుల కొరకేకాదు. సంవత్సరం మొత్తం ప్రత్యేకత ఉంటుంది. ప్రణాళికను ఏర్పాటు చేసిన తరువాత దానిని ఆచరింపజేయుటలో, వ్యవస్థ అధికారులకు కూడ ఆయా ప్రణాళికకు అనుగుణముగా పూర్తి స్థాయిలో నడుచుకునేటట్లుగా అన్ని విధాలుగా సహకరించుటకు ప్రతి షూరఅ సభ్యుడు ప్రయత్నించాలి. ఇది వారి బాధ్యత కూడ. ఇలా జరిగినప్పుడే జమాఅత్ అభివృద్ధికి చెందిన ప్రణాళికలు సరైన విధముగా ముందుకు వెళుతాయి. వాటిపై పూర్తి స్థాయిలో ఆచరించ గల్గుతారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారికి అప్పగించిన మార్గదర్శకం మరియు సన్మార్గపు లక్ష్యాలు పూర్తి కావడంలో మనం కూడ సహాయకులుగా నిలిచిన వారము అవుతాము. ఒకవేళ ఇలా సహకరించినచో షూరఅ సభ్యుడు కావడం నిష్ప్రయోజనమే అవుతుంది.

ఇక్కడ మరొక విషయాన్ని ప్రస్తావించదలిచాను. ప్రపంచంలోని అన్ని దేశాలలో షూరఅ కార్యకలాపాలు ఆయా దేశాల అమీర్ గారి సారథ్యంలో నిర్వహించబడుతాయి. కొన్ని సార్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తపర్చువారు ఉత్సాహంతో, ఉత్తేజంతో ఉపన్యసిస్తూ షూరఅ పవిత్రతకు భంగం కల్గించే పదాలను పలుకుతుంటారు. మొదటి విషయమేమనగా సభ్యులు ఎప్పుడు ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తపర్చిన కూడ అత్యుత్సాహంను ప్రదర్శిస్తూ మరియు తెలివి తేటలను పోగోట్టుకొంటూ ఉపన్యసించే బదులు, రెచ్చగొట్టే విధముగా ప్రసంగాలు చేసే బదులు, సరళమైన, సభ్యతగల పదాలతో తమ అభిప్రాయాన్ని వ్యక్త పర్చడం సముచితముగా ఉంటుంది.

కొన్ని సార్లు అభిప్రాయాన్ని వ్యక్త పర్చువారు ఉపయోగించే పదాల వలన సభ్యులు గాని, షూరఅను కొనసాగిస్తున్న అమీర్ లేదా సదర్ గాని ఈ సభ్యుడు తమను పరోక్షముగా లేదా ప్రత్యక్షముగా మాకు వ్యతిరేకముగా మాట్లాడుతున్నాడు అని భావించుకుంటారు. అందువలన ఆ కార్యక్రమానికి అధ్యక్షులైనందున అలాంటి సభ్యులును మందలిస్తూ వారిని అడ్డుకోవడం జరుగుతుంది. అసహనాన్ని ప్రదర్శించడం జరుగుతుంది. కావున అమీర్‌లు కూడ సహనాన్ని పాటించాలి. అంతేగాకా ఆ సభ్యుడు జమాఅత్ ప్రయోజనాల దృష్టియందుంచుకొని, జమాఅత్ పట్ల ఉన్నటు వంటి బాధతో అలా మాట్లాడుతున్నాడని అర్థం చేసుకోవాలి.

| | |
|---|---|
| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

ఒకవేళ కఠిన పదాలను ఉపయోగించినచో లేదా షూరఅ పవిత్రతకు భంగం వాటిల్లునటు వంటి పదాలను ఉపయోగించినచో వారిని సున్నితముగా అడ్డుకోవాలి. ఆపై సదర్ లేదా సభ్యులు వ్యక్తిగతముగా భావించే విధముగా మాట్లాడడం సమంజసం కాదని తెలియపర్చాలి.

ప్రత్యేకించి బడ్జెట్ విషయంలో చర్చలు జరుగుతాయి. ఆ సమయంలో అనేకులు అత్యుత్సాహంను ప్రదర్శిస్తుంటారు. మరి కొందరు ఆందోళనలను వ్యక్తపరుస్తుంటారు. ఇలాంటి సమయంలో కూడ ఆర్థిక విభానికి చెందిన సెక్రటరి లేదా సెక్రటరి మాల్ లేదా కార్యక్రమ అధ్యక్షులు వారి అభ్యంతరాలను విని వారికి తగిన సమాధానం ఇవ్వాలి, బడ్జెట్ ఏ విధముగా తయారు చేయడం జరిగింది, ఎలా సేకరించడం జరుగుతుంది?, ఎలా ఖర్చు పెట్టడం జరుగుతుంది అనే వాటిని అర్థమయ్యే విధముగా తెలియజేయాలి. అభిప్రాయాన్ని వ్యక్త పర్చుసభ్యులు జమాఅత్ ప్రయోజనాల దృష్ట్యా మాట్లాడుతుంటారు. కావున అసహనాన్ని ప్రదర్శించకూడదు. అదే విధముగా ఎజెండాలోని ఇతర అభిప్రాయాల సేకరణలోకూడ కొన్ని సార్లు వాదోపవాధనలు జరుగుతుంటాయి. అందువలన నిర్వాహకులు మరియు సభ్యులు కూడ ఆందోళనకు గురి అవుతుంటారు. లేదా నిర్వాహకుల పట్ల చాలా ఎక్కువ భయం ఉన్నట్లుగా పూర్తిగా మౌనం వహిస్తుంటారు. ఇలా భయపడేవారు కూడ తమ హక్కును చెల్లించని వారుగానే మిగిలిపోతుంటారు.

కావున ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ప్రజలు సభ్యులను తమ ప్రాతినిధ్యం వహించుటకు మరియు న్యాసపు హక్కులను చెల్లించుటకే ఎన్నుకున్నారు.

అందుకే ఎవరు కూడ వ్యక్తిగతంగా తీసుకోవద్దు, ఎవరు కూడ మరెవరికి భయపడకూడదు. తువద్దు అమానాతి ఇలా అహ్లిహా (అన్నిసా:59 అనగా న్యాసాలను వారి అర్హులకు అప్పగించండి అనే అల్లాహ్ తాలా యొక్క ఆదేశాను సారంగా ప్రజలు వారిని సభ్యులుగా ఎన్నుకున్నారని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. వర్తమాన ఖలీఫా కూడ అదే విధముగా అర్థం చేసుకుంటాడు. ప్రజలు సద్బుద్ధితో అల్లాహ్ తాలా ఆదేశాలను పాటిస్తూ తమ ప్రతినిధులను ఎన్నుకున్నచో అందుకు అనుగుణముగానే వారు తమ తమ హక్కులను చెల్లించాలి. ఒకవేళ ఆయా ప్రతినిధులు ఆ హక్కును షూరఅ మరియు షూరఅ తరువాత చెల్లించనిచో వారు జమాఅత్ సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయువారే కాకుండా వర్తమాన ఖలీఫా పట్ల కూడ న్యాసాన్ని చెల్లించని వారు అవుతారు. పైగా అన్యాయులుగా మిగిలిపోతారు. కాని ఇక్కడ మరొక విషయం గలదు. కొందరు నిష్టాపరతను దృష్టియందుంచుకోకుండానే ప్రతినిధులను ఎన్నుకుంటారు. అలాంటి వారు బంధువు మిత్రుల పట్ల గల ప్రేమ సహాయంతో ఎన్నుకోబడుతారు.

మొత్తానికి ఇలా ఎన్నుకున్నచో అలా ఎన్నుకునేవారు కూడ పాపము చేసిన వారు అవుతారు. ఇది తప్పుడు పద్ధతి. ఒకవేళ వారు అట్టి హక్కును చెల్లించనిచో వారు వెంటనే అస్తఘ్‌ఫార్‌లను పఠించాలి. కాని ఆచరణ పరంగా మరియు ఆధ్యాత్మిక పరంగా ఉండాల్సిన ప్రామాణికం లేకుండానే ఎన్నుకోబడిన వారిని వారు పదవి దారులైన మరియు ప్రతినిధులైన వారు ఎన్నుకోబడినందున వారిని అట్టి షూరలో సభ్యులుగా అనుమతిస్తుంటాను. కావున వారు కూడ అస్తఘ్‌ఫార్‌లను పఠించాలి. తమ స్థితిగతులలో అనుకూల మార్పును కల్గించుకుంటూ, నిష్టాపరతతో ముందుకు నడుచుటకు ప్రయత్నించాలి. తమను తాము న్యాసపు హక్కును చెల్లించు వారిగా మల్చుకొనుటకు ప్రయత్నించాలి. ఇలాంటి ప్రయత్నాలు జరిగినప్పుడే అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారగుదురు. అంతేగాకా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యాన్ని నెరవర్చుటలో సహాయకులుగా నిలిచెదరు. తమ ఆచరణ మరియు ఆధ్యాత్మిక స్థితిగతులను ఉన్నతముగా తీర్చిదిద్దు వారగుదురు.

నేను ముందుగా తెల్పినట్లుగా ప్రతినిధులు ఒక సంవత్సరం కోసం ఎన్నుకోబడుతారు. కావున ఈ మధ్య కాలంలో వారు నిర్వాహకులకు సహకారంను అందించాలి. అంతేగాకా తీర్మాణాలను స్వయముగా ఆచరించాలి. ఇతరుల ద్వారా ఆచరింపజేయాలి. ఈ అంశంను గూర్చి మీ జమాఅత్‌లో ఆచరిస్తున్నారా? లేదా?

| | |
|---|---|
| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

ఏ స్థాయిలో ఆచరిస్తున్నారు?, వర్తమాన ఖలీఫా తీర్మానించిన ట్లుగా ఆచరిస్తున్నారా? లేదా ? అని ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలి.

ఈ విధముగా వర్తమాన ఖలీఫాకు సహాయకులుగా నిలవాలి. తీర్మాణాలు జమాఅత్‌లకు వెళ్ళిన తరువాత పదవి దారుల అలసత్వానికి గురి అవుతుండడాన్ని కొన్ని సందర్భాలలో చూస్తుంటాము. తీర్మాణించబడిన వాటికి అనుగుణముగా నడుచుకోవడం జరుగదు. అలాంటి పరిస్థితులలో ప్రతి నిధుల కర్త్యవమేమనగా వారు కేవలం జమాఅత్ సభ్యులకే కాకుండా పదవి దారులకు కూడ ఇటువైపు శ్రద్ధను కనబర్చేలా చూడాలి. అయినా కూడ వారు శ్రద్ధ చూపనిచో, ఆయా నిర్ణయాల మేరకు అనగా నడుచుకోవలసిన విధంగా నడుచుకోవడం లేనిచో వారు కేంద్రానికి వ్రాసి పంపవచ్చును. అలాగే చాలా మంది పదవి దారులు కూడ షూరఅ సభ్యులుగా ఎన్నుకోబడుతారు. కావున వారు కేవలం వారి శాఖకు చెందిన పనులను చూసుకోవడమే గాకుండా షూరఅ నిర్ణయాలను, మరియు వర్తమాన ఖలీఫా తీర్మాణాలకు అనుగుణంగా నడుచుకోనిచో, ఆచరించనిచో అలాంటి వారి పట్ల దృష్టి సారించాలి. అలా వారి శాఖకు చెందినవారైనను, ఇతర శాఖలకు చెందిన వారైనను, పదవి దారులైనను, అమీర్‌లు అయినను అందరు ఆచరించేలా చూడాలి. కార్యనిర్వాహక సభ్యులలో కూడ ఈ విషయాన్ని గూర్చి చర్చించాలి. లేనిచో పదవి దారులు మరియు ప్రతినిధులు ఎవరు కూడ తమ హక్కులను చెల్లించడం లేదని భావించవలసి ఉంటుంది. ఈ ప్రపంచంలో కొందరు సాకులు చెప్పి తప్పించుకుంటారు. కాని అల్లాహ్ తాలాకు తెలియని ఏ విషయం ఉండదు. న్యాసాలను చెల్లించు విషయంను గూర్చి అతడు తప్పకుండా ప్రశ్నిస్తాడు. అందువలన చాలా చింతించ వలసిన ఆంశం ఇది. మేము షూరఅకు ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డాము అని సంతోషించ కూడదు. గర్వించకూడదు. తమ తమ బాధ్యతల పట్ల ప్రతి ఒక్కరికి చింతన ఉండాలి.

నేను ముందుగా తెల్పినట్లుగా జమాఅత్‌లలో పదవి దారులకు నచ్చజెప్పినా కూడ వారు షూరఅ నిర్ణయాలనలు ఆచరించడం లేనిచో వారికి నచ్చజెప్పవలసిన బాధ్యత ప్రతినిధులపై ఉంటుంది. వారికి నచ్చజెప్పినా కూడ ఆచరించనిచో వారిని గూర్చి కేంద్రానికి ఫిర్యాదు చేయండి. షూరఅ ఆంశాలను అధికులు నేడు కూడ ఆచరిస్తున్నారు. ఆచరించడం లేదని కాదు. కొందరు అందుకు అనుగుణముగా ఆచరిస్తుంటారు. ఒకవేళ పదవి దారులు ఆచరించనిచో వారిని గూర్చి కేంద్రానికి సమాచారాన్ని అందిస్తారు. సాధారణముగా ఏదేని పదవి దారునితో ఏదేని వ్యక్తిగత బేధాభిప్రాయం ఏర్పడినప్పుడు మాత్రమే ఇలాంటివి జరుగుతుంటాయి. ఇది నిష్టాపరతతో కూడిన పని కాదు. ఒకవేళ నిష్టాపరతను పాటిస్తు ప్రతి సభ్యుడు, ప్రతి పదవి దారుడు ఆమోదించబడిన షూరఅ నిర్ణయాల మేరకు ప్రతి ఒక్కరిని ఆచరింప జేయుటకు ప్రయత్నించినచో ఎన్నడు కూడ ఇలాంటి పరిస్థితి ఎదురు కాదు. అనగా ఆ నిర్ణయం మరల తదుపరి సంవత్సరం లేదా రెండు మూడు సంవత్సరాల తరువాత ప్రవేశపెట్టవలసిన ఆవసరమే ఉండదు.

మరల ఆ అభిప్రాయమే వచ్చినచో దాని అర్థం ముందు తీసుకున్న నిర్ణయాన్ని పూర్తి స్థాయిలో ఆచరించలేదు. లేదా ఆచరించ వలసిన విధముగా ఆచరించి ఉండరు.

కావున ఇలాంటి జమాఅత్ మరియు పదవి దారులు ఆలోచించవలసిన దేమనగా ఇదే నిష్టాపరతను అవలంభించడమా? మరియు ఇదే న్యాసాల హక్కుల చెల్లించడం అంటారా?. ఖిలాఫత్ పట్ల విధేయత చూపుతామని చేసిన వాగ్దానాన్ని నెరవేర్చడం అంటే ఇదేనా?. ఆయా దేశాలలో ఉన్నటు వంటి జమాఅతులు మరియు కేంద్రము ఆయా ఆంశాలపై ఆచరించడం లేదని తెలుసుకున్న తరువాతనే ఇలాంటి అభిప్రాయాలను, ప్రణాళికలను రూపొందిస్తుంది. ఒకవేళ ఆచరిస్తున్నచో, అన్ని స్థాయిల వారు ఆచరిస్తున్నచో అన్ని జమాఅత్‌ల వారు ఏ స్థాయి మేరకు ఆచరిస్తున్నారని పర్యవేక్షిస్తున్నచో ఆయా అభిప్రాయాలు మరల ప్రస్తావించబడవు. కేంద్రము కూడ ఆయా అభిప్రాయాలను మరల సిఫారిస్సు చేస్తూ వర్తమాన ఖలీఫా సన్నిధికి పంపించవు. ఎందుకనగా వాటిని ఒక సంవత్సరం ముందుగాని, రెండు మూడు సంవత్సార ముందుగాని ప్రవేశపెట్టి ఉంటారు. అందుకే వాటిని షూరఅలో మరల ప్రవేశపెట్టుటకు అనుమతి ఉండదు. ఈ సమాధానం వ్రాస్తున్నప్పుడు దేశ కేంద్ర వ్యవస్థ సిగ్గుపడుతూ మేము ఈ విషయంలలో సిగ్గుపడుతున్నాము, మేము ఈ ఆంశంపై ఆచరింపజేయలేక పోయాము. ఈ సంవత్సరం ఆచరింప జేస్తాము, ఒకవేళ ఆచరింపజేయనిచో మేము దోషులము అవుతాము, తమ న్యాసపు హక్కులను చెల్లించని వారిలో మేము కూడ పరిగణించబడుతాము అని వ్రాయాలి. ఇలా వారు వ్రాసి పంపాలి. ఆ తరువాత మరల ఇలా వ్రాయండి. కావున మేము మనస్పూర్తిగా క్షమాపణలు కోరుతున్నాము. ఈ ఆంశాన్ని ఈ సంవత్సరం ప్రవేశపెట్టుటకు అనుమతి ఇవ్వకండి అని విన్నవించుకుంటున్నాము. ఇలా వ్రాసి నప్పుడే వారికి కూడ బాధ్యతలను గూర్చి తెలిసి వస్తుంది. చివరికి నిర్వాహకులకైన, ప్రతినిధులకైన మేము పెద్ద పెద్ద ప్రణాళికలను రచించి, ఖలీఫా సన్నిధికి పంపించి, మేము ఇలా చేస్తాము, అలా చేస్తాము అని ప్రగల్బాలు పలికాము. కాని అలా చేయలేక పోయాము, కావున దోషులమైనాము, మరియు వర్తమాన ఖలీఫా గారి నమ్మకాన్ని వమ్ము చేశాము అనే భావనైన వారిలో కల్గుతుంది. ఈ విధముగా సామూహికముగా వారిలో ఆత్మ పరిశీలన జరిగినప్పుడు వ్యక్తి గతంగా కూడ పదవి దారులు మరియు షూరల ప్రతినిధులు కూడ తమ ఆత్మ పరిశీలన చేసుకొని అస్తగ్‌ఫార్‌లు చదువుతుండాలి. ఆ ఆంశంపై ఆచరించక పోవడానికి గల కారణాలను కూడ క్రింది స్థాయి నుండి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తుండాలి. ఇలాంటి పర్యవేక్షణలే జమాఅత్‌ను సరైన విధముగా ముందుకు తీసుకవెళ్ళుతాయి. లేనిచో మాటలు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేవు. వివిధ దేశాలలో ఈ స్థాయి మేరకు పర్యవేక్షణలు జరపవలసిన అవసరం ఉన్నది. చురుకుగా పని చేసే కొన్ని జమాఅత్‌లు పూర్తిగా వంద శాతం కాకపోయినా 70 నుండి 80 శాతం వరకైన ఆచరిస్తుంటాయి. పూర్తి శ్రద్ధతో ఆచరిస్తుంటాయి. వర్తమాన ఖలీఫా ఆమోదంతో మనకు ఈ ప్రణాళిక అందినది. కావున మనం ఖలీఫా గారి నమ్మకాన్ని వమ్ము కాకుండా చూసుకోవాలి అని ఆలోచిస్తుంటారు. మరి ఈ జమాఅత్ వారికి ఇంతటి ఉత్సాహం ఎక్కడి నుండి వచ్చింది?. ఈ జమాఅత్ సభ్యులలో ఇంతటి విప్లవాత్మక మార్పును తీసుకవచ్చిన ఈ ఉత్సాహం ఎక్కడి నుండి వచ్చిందనే విషయాన్ని తెలుసుకోవాలి. ఇలాంటి చురుకు దనం గల జమాఅత్ పదవి దారుల మరియు అశ్రద్ధ చూపు జమాఅత్ పదవిదారులతో సమావేశం నిర్వహించాలి. ఇంకా చెప్పదలచినచో కేంద్ర పదవి దారులతో కూడ సమావేశం నిర్వహించాలి. వారి అనుభవాలను తెలుసుకొని వాటి నుండి ప్రయోజనాన్ని పొందాలి.

ఒకవేళ ఏదేని ప్రాంతంలో ఒక్క జమాఅత్ కూడ చురుకుదనంతో పని చేస్తున్నచో, తమ కార్యనిర్వాహక మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పూర్తి స్థాయిలో పాల్గొంటున్నచో అట్టి జమాఅత్ విధి విధానాలను ఇతర పది జమాఅత్‌కు పంపిణి చేసినచో వారికి కూడ ప్రయోజనాన్ని చేకూర్చగలవు. కాని ముఖ్య విషయమేమనగా, కేంద్ర వ్యవస్థలోని ప్రతి కార్యదర్శి మరియు పదవిదారులు మరియు షూరఅ ప్రతినిధులు తమ తమ బాధ్యతలను విశ్వాస భరితంగా ఆచరించినప్పుడే ఇది సాధ్యమవుతుంది.

కొన్ని జమాఅత్‌లు లేదా దేశాలు కూడ ఈ విధముగా పర్యవేక్షణలు జరపాలి. వాటి ద్వారా ప్రయోజనాలు చేకూరుతాయి. గత మూడు సంవత్సరాల క్రితం షూరఅలో తీసుకున్న నిర్ణయాలను ఏ స్థాయి మేరకు ఆచరించడం జరిగింది. ఆచరిస్తున్నారు అని తెలుసుకోవాలి. వాటిని గూర్చి త్రైమాసిక నివేధికను కేంద్ర కార్యాలయానికి పంపించాలి. అంతేగాని మేము ఈ ఆంశాన్ని గత మూడు సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టాము.కావున ఈ సంవత్సరం మరల ఇది ప్రవేశపెట్టబడదు అని చెప్పి ఖాళీగా కూర్చొకుండా మేము ఆయా ఆంశాలను ఆచరిస్తూ ఈ స్థాయి మేరకు మేము మా లక్ష్యాన్ని చేరుకున్నాము, ఇంకా ప్రయత్నిస్తున్నాము అని కేంద్రానికి నివేధికలను పంపించాలి. ఇలా చేయడం వలన అలసత్వం వహించే జమాఅత్‌లు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

కూడ చురుకుగా పని చేయుటకు ముందుకు వస్తాయి. కేవలం మనం మాటలతో ప్రపంచాన్ని జయించలేము. అందుకోసం ఆచరించాలి. కృషి చేయాలి.

ఎక్కడైతే పటిష్టమైన ప్రణాళిక అవసరం ఉన్నదో అక్కడ క్రియశీలత ఆవశ్యకత అధికముగా ఉంటుంది. తమ తమ ప్రార్థనల ప్రామాణికాన్ని పొందవలసిన అవసరం ఉన్నది. ఒకవేళ పదవి దారులు మరియు షూరఅ ప్రతినిధులు తమ తమ ప్రార్థనల ప్రామాణికాలను మెరుగు పర్చుకొనుటకు కృషి చేసినచో, మస్జిద్‌లను జనావాసాలుగా తీర్చిదిద్దుటకు తమ నడవడికను ఆదర్శవంతముగా చూపినచో మస్జిద్‌లలో వచ్చేవారి సంఖ్య 3 నుండి 4 రెట్లు వరకు పెరుగుతుంది. ఇందుకోసం కూడ మనం పరిశీలనలు చేయాలి.

కావున తమ ఆచరణాత్మక నడవడిక, ప్రజలతో ప్రేమానురాగాలతో వ్యవహరించడం, వారి బాధలను మనస్సులో నింపుకోవడం, వారి కోసం తమ కోసం దుఆలు చేయడం, వర్తమాన ఖలీఫా పట్ల చూపించే విధేయత యొక్క ప్రామాణికమును పెంచుకోవడం వంటివి ప్రతి పదవిదారుని మరియు షూరఅ సభ్యుల ప్రత్యేక విశిష్టతై ఉండాలి. అప్పుడే ఒక విప్లవాత్మకమైన మార్పును సామూహికముగా జమాఅత్‌లో తీసుకరావడంను చూడవచ్చును.

మనపై చాలా పెద్ద బాధ్యత ఉన్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ యొక్క ముఖ్యోద్దేశం మరియు హుజూర్ (స) గారి కార్యదీక్షత సాధారణ కార్యచరణలు కావు. ప్రపంచానికి అందమైన ఇస్లాం బోధనలతో కూడిన సందేశాన్ని అందించి ప్రపంచాన్ని ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను ఆరాధించే విధముగా నిరంతరం కృషి చేయడానికి ప్రయత్నించాలి.

ప్రపంచంలోని అన్ని దేశాలలో షూరఅ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. మనం మన ఆచరణాత్మక స్థితిగతులను చక్కదిద్దుకోవడం కోసం ప్రణాళికలను రూపొందించుకుంటూ , ఏకేశ్వరుడైన అల్లాహ్ సందేశాన్ని అందించడం కోసం మరియు ప్రపంచాన్ని ఒకే సమాజంగా మార్చడం కోసం, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం క్రిందికి తీసుకరావడం కోసం ఒక విప్లవాత్మక మార్పును తీసుకవచ్చే ప్రణాళికలను కూడ రూపొందించుకోవాలి.

ఈ కార్యక్రమాలన్నింటిని నెరవేర్చుటకు ఖర్చుచేయవలసి ఉంటుందనే విషయాన్ని కూడ ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. ధనము కూడ అవసరం ఉంటుంది. అందుకే తక్కువలో తక్కువగా ఖర్చుచేసి ఎక్కువలో ఎక్కువగా ప్రయోజనాలను పొందుటకు అనుగుణముగా కూడ ఆర్థిక ప్రణాళికలను ఏర్పాటు చేయాలి. జమాఅత్ అధిక సభ్యులు పేదవారు, మధ్య తరగతికి చెందినవారు. అందుకే మన చందాల రాబడిని దృష్టియందుంచుకోని తక్కువ ఖర్చుతో ఎక్కువ ధార్మిక ప్రచారానికి శ్రీకారం చుట్టుటకు మరియు ప్రచార కార్యక్రమాలను నిర్వహించుటకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించుకోవాలి. మనం ఈ కార్యక్రమాల వాస్తవికతను అర్థం చేసుకున్నప్పుడే మనం ఈ కార్యక్రమాలను చేపట్టగలము. కావున మనం నిష్టాపరతను అవలంభిస్తూ మన బాధ్యతలను, మన న్యాసములను మనం చెల్లించాలి. ధార్మిక సేవను ఒక దైవానుగ్రహముగా భావించుము. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం నిష్టాపరతను అనుసరించాలని ఒక చోట తెల్పుతూ ఇలా అన్నారు. యా అయ్యుహల్లజీన ఆమనూ ఇన్ తత్తఖుల్లాహ యజ్ అల్లకుం ఫుర్‌ఖానన్ వ్వ యుకఫ్ఫిర్ అన్‌కుం సయ్యిఆతికుం (అన్‌ఫాల్:30) మరల ఇలా తెలిపారు. వ యజ్‌అల్లకుం నూరన్ తమ్‌షూన బిహి (అల్ హదీద్: 29) అనగా ఓ విశ్వాసులారా! ఒకవేళ మీరు నిష్టాపరులై నిలకడగా ఉన్నచో మరియు అల్లాహ్ తాలా కొరకు నిష్టాపరత సుగుణాలను స్థాపించి, స్థిరత్వంను అవలంభించినచో అల్లాహ్ తాలా మిమ్ములను మరియు మీ ప్రత్యర్థుల మధ్య ఒక స్పష్టమైన వ్యత్యాన్ని చూపును. ఆ వ్యత్యాసం ఏమిటనగా మీకు ఒక తేజస్సును ఇవ్వడం జరుగుతుంది. ఆ తేజస్సుతో మీరు అన్ని మార్గాలలో నడుస్తుంటారు. అనగా ఆ తేజస్సు మీ అన్ని కార్యక్రమాలలో, సంభాషణలలో, శక్తి సామర్థ్యములలో నిండి ఉండును. మీ విజ్ఞతలో ఆ తేజస్సు కనిపించును, మీ నోటి నుండి వెలువడు ప్రతి మాటలో ఆ తేజస్సు కనిపించును. మీ కన్నులలో కూడ ఆ తేజస్సు కనిపించును. మీ చెవులలో కూడ ఆ తేజస్సు కనిపించును. మీ నోటిలో మరియు మీ పలుకులలో , మీ ప్రతి కదలికలో, మీ మౌనంలో కూడ ఆ తేజస్సు కనిపించును. మీరు నడుచునట్టి మార్గం కూడ తేజస్సుతో నిండియుండును. మొత్తానికి మీరు అనుసరించు మార్గాలన్నియు, మీ శక్తి సామార్థ్యపు మార్గాలన్నియు, మీ జ్ఞానేంద్రియాలన్నియు ఆ తేజస్సుతో నిండి యుండును. మీరు తల నుండి కాళ్ళ వరకు తేజస్సుతో నిండి యుంటారు."

(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 5, పుట 177-178)

అల్లాహ్ తాలా మనందరికి నిష్టాపరతపై నడుస్తూ తమ తమ బాధ్యతలను నెరవేర్చు భాగ్యమును కల్గించుగాకా!. అల్లాహ్ తాలా మన తప్పిదాలను , నిర్లక్ష్యాలను, బలహీనతలను దూరం చేయును గాకా! తన అనుగ్రహాలను ఎల్లప్పుడు మనకు అనుగ్రహించుగాకా!.

---

(2వ పేజి తరువాత) అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక మార్గంను చూపారు. నమాజ్ సల్పుచున్నప్పుడు నీ నమాజ్‌కు ఎక్కడైతే భంగం కల్గినదో రుకూలోకి వెళ్లనిచో మరల అక్కడి నుండే ప్రారంభించుము. నీకు ఎక్కడైతే ఏకాగ్రత తప్పినదని తెలిసినదో అప్పుడే అవూజ్ బిల్లాహి మినష్షయితాన్ నిర్రజీం. అని చదువి, ఆ తరువాత పున: ప్రారంభించుము. పదే పదే ఈ దుఆను పఠించుము. ఒకవేళ రుకూలోకి వెళ్లినచో ఏకాగ్రతను క్రేంద్రీకరించుము. అస్తఘ్ ఫిరుల్లాహ్‌ను పఠించి చెడుఆలోచనల నుండి దూర ముండుము. ఆలోచనలు వస్తుంటాయి. కాని ఇదే అసలైన ధర్మ యుద్ధం. నమాజ్‌ను స్థిరపర్చుమనే ఆదేశంను అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఆదేశించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: నమాజ్‌ను స్థిరపర్చుము అనే ఆదేశం ద్వారా తెలియునదేమనగా నమాజ్ సల్పునప్పుడు పదే పదే ఆలోచనలు వచ్చును. ఆలోచనలు ఎప్పుడు వచ్చిన కూడ ఆ ఆలోచనలను వీడి నమాజ్ వైపు శ్రద్ధను మరల్చవలెను. ఇది కూడ నమాజ్‌ను స్థిరపర్చుము అనే ఆదేశంలోని ఒక భాగమే. ప్రయత్నించవలెను, మానవుడు నెమ్మది నెమ్మదిగా ప్రయత్నించినప్పుడు అలవాటు పడిపోతుంది. ఆ విధముగా ఆలోచనలు మరెప్పుడు రావు.

ప్రశ్న: మీరు ఘానా వెళ్లినప్పుడు మీకు ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి?. అక్కడ సరిగా త్రాగాడానికి కూడ నీళ్ళు లభించేవి కావని తెలిసింది. అక్కడి అహ్మదీయుల సంఖ్య ఎంత?.

సమాధానం: నేను జీవితంను అంకితం చేసి వెళ్ళాను, అక్కడ నేను ఏ రోజు ఏ సమస్యను కూడ అంతపెద్దగా భావించలేదు. సాధారణముగా కష్టాలు ఎదురవుతాయి. వాటిని గూర్చి ఆలోచిస్తుంటే కష్టాలుగానే అనిపిస్తాయి. ఒకవేళ మంచి నీరు దొరకనిచో నేను నా మోటర్ సైకిల్‌పై ఒక క్యాన్ తీసుకొని చెరువులోకి వెళ్లి చెరువులోని ఆ కలుషిత నీటినే తీసుకవచ్చి వాటిని శుభ్రపర్చి ఉపయోగించుకునే వారము. కొన్ని సందర్భాలలో అక్కడ పని చేసేవారే వచ్చి నీటిని పోసి వెళ్ళేవారు. ఇలాంటి చిన్న చిన్న సమస్యలు జీవిత సమర్పికులకు ఎదురవుతూనే ఉంటాయి. వీటిని కష్టాలుగా భావించకూడదు. ఇలాంటి వాటిని ఎదుర్కొనుటకు సిద్ధమై వెళ్లవలెను. జీవితంను అంకితం చేసిన తరువాత వీటిని కష్టాలని ఆలోచించుకోకూడదు.

ఘానాలో సుమారు 10 లక్షల కన్న అధికముగానే అహ్మదీయులు ఉండవచ్చును. నేను 80వ దశకంలో అక్కడ ఉన్నప్పుడు సభలలో, సమావేశాలలో అంతగా పాల్గొనేవారు కాదు. 8 నుండి 10 వేల వరకు పాల్గొనేవారు. 1981లో ప్రభుత్వం చేప్పటిన జనాభ లెక్కల ప్రకారం తమను తాము అహ్మదీయులుగా నమోదు చేసుకున్న వారి సంఖ్య 3 లక్షలుగా పేర్కొనడం జరిగినది. కాని ఇప్పటి వరకు చాలా మంది బైఅత్‌లు చేసినారు. నేను ఒక అంచనా ప్రకారం తెలుపుచున్నాను

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

వాస్తవానికి అంతకు మించే అహ్మదీయులు ఉన్నారు. నేటి రోజులలో వేల సంఖ్యలలో ప్రజలు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నారు. నేటి నుండి 15 సంవత్సరాల క్రితం వరకు చాలా వరకు బైఅత్‌లు అయినాయి. కాని సుదూర ప్రాంతాలలో ఉండడం వలన సంబంధాలు కొనసాగలేక పోయాయి. కొందరు మౌల్వీలు వారిని భయపెట్టి జమాఅత్ నుండి దూరం చేసారు. కాని 2003లో నేను ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత మురబ్బీలతో సమావేశం ఏర్పాటు చేసి గతంలో ఆఫ్రికాలో చేయబడిన బైఅతులను పునరుద్ధరించుటకు ప్రయత్నించుమని ప్రణాళికను సిద్ధము చేసాను. వారిని మరల అహ్మదీయత్ వైపు తీసుక రమ్మని సూచించినాను. అహ్మదీయేతరులకు ప్రచారం చేయమని తెల్పినాను. నేడు అతి చిన్న గ్రామాలలో కూడ బైఅత్‌లు చేయుచున్నారు. అచట మస్జిద్‌లు నిర్మించాలనే ప్రయత్నము కూడ చేస్తున్నాము. కొన్ని గ్రామాలు సుదూర ప్రాంతాలలో గలవు. కేవలం సైకిల్ ద్వారా మాత్రమే వెళ్ళే మార్గం ఉంటుంది. ఆ మార్గంలో కేవలం ఒక్కరు మాత్రమే ప్రయాణించగలరు. అక్కడ ఎలాంటి వాహనాలు కూడ ఉండవు. తూర్పు ఆఫ్రికాలో నేను ఉండేవాడిని, అక్కడే మన స్కూల్ గలదు. కాని అహ్మదీయులు ఎవ్వరు అక్కడ ఉండేవారు కాదు. నేను ఒక్కడినే అక్కడ ఉండేవాడిని. నెమ్మది నెమ్మదిగా ఒక బాలుడు స్కూల్‌కు రావడం మొదలు పెట్టాడు. ఆ తరువాత ఇద్దరు, ముగ్గురు అహ్మదీయులైనారు. ఆ తరువాత అక్కడికి ఒక మిషనరీ వచ్చాడు. ఆ తరువాత నా భార్య పిల్లలు వచ్చారు. నేను అక్కడ మొదటిసారిగా పండుగ నమాజ్ చదువించినప్పుడు కేవలం ముగ్గురమే ఉండేవారము. అయినా కూడ అక్కడ క్యాథలిక్ క్రైస్తవులు ఎంతో అందమైన చర్చిని నిర్మించిరి. మా ఇంట్లో దీపం వెలిగించుటకు కిరోసిన్ కూడ ఉండేది కాదు. కాని మిషనరీ ఇంట్లో జనరేటర్ ఉండేది. మోటర్ సైకిల్ ఉండేది. వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించబడేవి. మేము ఎక్కడికైనా వెళ్ళవలసి వచ్చినచో సైకిల్‌పై మాత్రమే వెళ్ళేవారము. ఫాద్రిలు మోటర్ సైకిల్ ద్వారా సుదూర ప్రాంతాల వరకు చేరుకునేవారు. ఎందుకనగా తూర్పు ఆఫ్రికాలో ఎక్కువగా అన్యారాధులు ఉండేవారు. అడవి జాతికి చెందిన తెగల వారు ఉండేవారు. ప్రారంభములో మన వారి పరిస్థితి కూడ ఇలాగే ఉండేది. కాని నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అక్కడ జమాఅత్ స్థాపించబడినది. ఆ ప్రాంతములోని విగ్రహారాధకులు ఇస్లాంను వ్యతిరేకించేవారు. కాని నేడు వారి పెద్ద పెద్ద పూజారులు కూడ ముస్లింలైనారు. అల్లాహ్ తాలా కృప వలన అక్కడ అనేక మస్జిద్‌లు గలవు. నేను ఉండే ప్రాంతము నుండి సుమారు 70 మైళ్ళ దూరంలో గల ఒక టమాలే పట్టణంలో మాత్రమే ఒక చిన్న మస్జిద్ ఉండేది. ఆ మస్జిద్‌లో సుమారు 100 మంది నమాజ్ సల్పేవారు. నేడు అక్కడ రెండు అంతస్థుల మస్జిద్‌ను నిర్మించినారు. ఆ మస్జిద్‌కు రెండు పెద్ద పెద్ద ప్రాంగణములు గలవు. ఇక్కడి మస్జిద్ కన్న పెద్దవి. జమాఅత్ అభివృద్ధి చెందుతుంది కావునే అక్కడ పెద్ద పెద్ద మస్జిద్‌లను నిర్మించడం జరుగుతుంది. ప్రజలు నమాజ్‌కు వస్తున్నారు. మస్జిద్ నిండిపోతుంది. ఎన్నో గ్రామాలు తరువాత కాలంలో అహ్మదియ్యత్‌ను స్వీకరించాయి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ చాలా వేగముగా అభివృద్ధి చెందుతుంది.

---

(గత సంచిక తరువాయి భాగం)

మరల సూర ఫాతిహాను ఇమాం వెనుక చదువచ్చునా? లేదా? అని ఒకరు ప్రశ్నించగా, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇట్లు వ్రాసిరి. మౌల్వీ షేర్ అలి (ర) గారు నాతో ఇట్లు తెల్పిరి: ఇమాం వెనుక ముఖ్తది కూడ సూర ఫాతిహా పఠించవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఎంతో ఉత్తేజంతో ప్రోత్సహించేవారు. అయినా కూడా వారు మరల ఇట్లు తెల్పిరి: సూర ఫాతిహా పఠించడం తప్పని సరే అయినను, ఒక వేళ ఎవరైనా ఇమాం వెనుక సూర ఫాతిహా చదువనిచో అతని నమాజ్ కాదని నేను తెలుపడం లేదు. ఎందుకనగా అనేక మంది సత్పురుషులు, దైవ జనులు ఇమాం వెనుక సూర ఫాతిహా చదవడం తప్పనిసరి అని భావించేవారు కాదు. అందుకని వారి నమాజ్‌లను నేను వృధా గావించబడినవని పేర్కొనడం లేదు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు మరల ఇట్లు తెల్పిరి: హనఫీల అభిమతం ఏమిటనగా, వారు ఇమాం వెనుక సూర ఫాతిహాను పఠించరు, కేవలం నిశబ్దంగా వింటారు. మరల అహలే హదీస్ వర్గము వారి అభిమతం ఏమిటనగా ముఖ్తదీలు కూడ ఇమాం వెనుక సూర ఫాతిహాను పఠించవలెను. ఈ విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అహలే హదీస్ అభిమతంను అనుసరించేవారు. అయినా కూడా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అహలే హదీస్ వారి వలే ఇమాం వెనుక సూర ఫాతిహా పఠించనిచో నమాజ్ పూర్తి కాదని ఏనాడు తెలుపలేదు.

(సీరతుల్ మహ్దీ సంపుటి 1, భాగం 2, పుట 334-335, ఉల్లేఖన సంఖ్య 361)


మున్షి రుస్తం అలి గారి ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక లేఖను వ్రాసిరి: ముఖ్తదీలు ఇమాం వెనుక సూర ఫాతిహా పఠించకున్నను నమాజ్ అవుతుంది. కాని పఠించడంలోనే శ్రేష్టత గలదు. ఒకవేళ ఇమాం త్వర త్వరగా పఠించినచో ముఖ్తదీలు చివరికి ఒకటి , రెండు సూక్తులనైన పఠించుటకు ప్రయత్నించవలెను. కాని గట్టిగా చదువకూడదు. అనగా ఇమాం పఠనం కన్న ఎక్కువ గట్టిగా చదువకూడదు. ఒకవేళ అవకాశం లభించనిచో ఏమి చేయగలము, ఒకవేళ చదువలేక పోయినచో ఏమి చేయలేము. కాని ఇమాం పఠనంను మాత్రం తప్పకుండా వినవలెను. ఆ విధముగా నమాజ్ పూర్తి గావించబడును, కాని ఉన్నతమైన స్థానము మాత్రం లభించదు.

(మక్తూబాతే అహ్మద్ సంపుటి 2, పుట 467, లేఖ సంఖ్య 20)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు మరల ఇట్లు తెల్పిరి: మియాం ఖైరొద్దిన్ సెక్వాని గారు వ్రాత పూర్వముగా నాతో ఇట్లు తెల్పిరి: ఒకసారి నేను ఇమాం వెనుక సూర ఫాతిహాను పఠించు విషయంను గూర్చి హుజూర్ (అ) గారిని ప్రశ్నించితిని, అందుకు హుజూర్ (అ) గారు ఇట్లు సమాధానం ఇచ్చిరి: ఇమాం వెనుక సూర ఫాతిహాను పఠించడం ఉత్తమమే. ఒకవేళ పఠించనిచో నమాజ్ అవుతుందా? కాదా? అని నేను మరల ప్రశ్నించితిని. అందుకు వారు (అ) నమాజ్ అవుతుంది కాని ఉత్తమమైన విధానం ఏమిటనగా ఇమాం వెనుక సూర ఫాతిహాను పఠించడం. ఒకవేళ ఇమాం వెనుక సూరఫాతిహా పఠించనిచో నమాజ్ కాని యెడల హనఫీలో ఎంతో మంది సత్పురుషులు గడిచినారు. వారందరు ఏవిధముగా సత్పురుషులుగా లెక్కించబడ్డారు. ఎంతో మంది సత్పురుషులు ఈ విధానాన్ని పాటించేవారు కాదు. నమాజ్ రెండు విధాలలో పూర్తి అవుతుంది. కాని శ్రేష్టతయే వ్యత్యాసం. అదే విధముగా నెమ్మదిగా ఆమీన్ అనడంపై గట్టిగా ఆమీన్ అనడంనకు ప్రాముఖ్యత గలదు.

( సీరతుల్ మహ్దీ, సంపుటి 2, భాగం4, పుట 153, ఉల్లేఖనం 1210)

పీర్ సిరాజుల్ హక్ గారు ఇట్లు ఉల్లేఖించిరి. క్రీ॥ శే॥ హజ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీం గారు ఒక సందర్భమున ఇట్లు తెల్పిరి: సియాల్‌కోట్‌కు చెందిన ఒక వ్యక్తి లేదా సియాల్‌కోటుకు చుట్టు ప్రక్కల గల ప్రాంతానికి చెందిన వ్యక్తి గావచ్చును, అతనికి మేము ప్రతి రోజు ఇమాం వెనుక సూర ఫాతిహా పఠించమని పదే పదే నచ్చజెప్పేవారము. అందుకు ఆధారములను కూడ చూపేవారము. అయినా కూడా ఆ వ్యక్తి పఠించేవాడు కాదు. కేవలం సాధారణముగానే నమాజ్‌ను మాతో కలిసి పఠించేవాడు. ఒకరోజు హుజూర్ (అ) గారి సన్నిధికి ఖాదియాన్‌కు వచ్చెను. ఒక రోజు ఈ విషయమును గూర్చియే చర్చ జరుగుచుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ సందర్భములో ఈ విధముగా తెల్పిరి: నమాజ్‌లో ఇమాం వెనుక సూర ఫాతిహా పఠించవలెను. వారు (అ) ఏ ఆధారమును కూడా పవిత్ర ఖుర్ఆన్ మరియు హదీసుల నుండి ప్రస్తావించలేదు. అయినా కూడ ఆ వ్యక్తి తరువాత నుండి ఇమాం వెనుక నమాజ్‌లో సూర ఫాతిహా పఠించడం ప్రారంభించెను.



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

## జామియా అహ్మదియ్య ప్రాధాన్యతను గూర్చి హుజూర్ అన్వర్ అయ్యదల్లాహ్ తాలా గారి ప్రసంగం:

అల్లాహ్ తాలా కృపానుసారము నేడు ప్రపంచములోని అనేక దేశాలలో జామిఅ అహ్మదియ్య ఏర్పాటు చేయడమైనది. అక్కడి నుండి మురబ్బీలు ( శిక్షకులు, ప్రచారకులు) తమ విద్యాభ్యాసం ముగించుకొని సేవలందించుటకు వచ్చారు, వచ్చుచున్నారు. కొద్ది రోజుల క్రితం జామియ అహ్మదియ్య కెనడా, ఇంగ్లాండ్ జామియాలలో ఉత్తీర్ణులైన విద్యార్థుల సంయుక్త స్నాతకోత్సవం జరిగినది. వీరు షాహిద్ పట్టా పొంది తమను తాము మురబ్బీగా సేవకు అంకింతం చేసుకున్నవారు. వీరిలో అధికులు లేదా అందరు వఖ్ఫే నౌ ఉద్యమములో పాల్గొన్నవారే. ప్రాపంచిక తళుకు, బెళుకు, ఆడంభరము శిఖర స్థాయికి చేరిన పశ్చిమ దేశాలలో నివసించుచు తమను తాము అంకింతం చేసి అల్లాహ్ తాలా ధార్మిక సైన్యంలో చేరుటకు తమను సమర్పించుకొనుట నిశ్చయముగా ఇది వారి అదృష్టమే. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చు విషయమును బహిర్గతము చేయుటయే. ఇది అల్లాహ్ తాలా అనుగ్రహము లేనిదే సాధ్యము కాదనే విషయమును కూడ ఎల్లవేళల గుర్తుంచుకోవలెను. అందుకు దీనిని అల్లాహ్ తాలా అనుగ్రహముగా భావించవలెను. అతని ఆస్థానంలో సాష్టంగము చేయుచూ అతని శుభమును సదా అన్వేషిస్తూ ఉండవలెను.

అదే విధముగా మురబ్బీలు, ముబల్లిఘ్‌ల అవసరమున్నదని, ఈ అవసరము రోజు రోజుకు పెరుగుచున్నదనే విషయమును కూడ నేను స్నాతకోత్సవంలో తెల్పినాను. అందుకోసమే వాఖ్ఫే నే నౌ బాలలు అధికముగా జామియా అహ్మదియ్యలో విద్యాభ్యాసం కోసం రావలెను. బాల్యము నుండే తమ పిల్లలకు తల్లిదండ్రులు ఈ విషయము వైపు శ్రద్ధను కల్గిస్తూ, జామియా అహ్మదియ్యలో ప్రవేశం పొందు ఆసక్తి కలిగేలా వారిని తీర్చిదిద్దాలి.

నేడు రబ్వా మరియు ఖాదియాన్‌లోనే గాకుండా యు.కే, జర్మనిలో కూడ జామియాలు గలవు. ఇందులో యూరప్‌కు చెందిన అహ్మదీయులు విద్యాభ్యాసం పొందుచున్నారు. అదే విధముగా కెనడాలో కూడ జామియా గలదు. అక్కడి జామియా ప్రభుత్వ గుర్తింపును కూడ పొంది యున్నది. అచట ఇతర దేశాలకు చెందిన వారు కూడ విద్యాభ్యాసం కొనసాగించుటకు వచ్చెదరు. ఘానాలో కూడ జామియా అహ్మదియ్యను ఏర్పాటు చేయడమైనది. ఈ సంవత్సరము అక్కడి జామియా నుండి కూడ మొదటి సారిగా షాహిద్ డిగ్రి పూర్తి చేసుకున్న వారు బయటకు వస్తున్నారు. అక్కడి జామియాకు కూడ ఇతర దేశాల అహ్మదీయులు వచ్చి విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. అదే విధముగా బంగ్లాదేశ్‌కు చెందిన జామియాలో, ఇండోనేషియాకు చెందిన జామియాలో కూడ ఈ సంవత్సరము నుండి షాహిద్ కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగినది.

అందుకే జామియాలో ప్రవేశం పొందుటకు వాఖ్ఫినే నౌ విద్యార్థులు ప్రయత్నించవలెను. వారి తల్లిదండ్రులు వారిని ఈ విధముగా సిద్ధము చేయవలెను. మన జామియాలలో సాధ్యమైనంత వరకు విద్యార్థులకు ప్రవేశాలను కల్పించవలెను. అప్పుడే మనకు కావలసినట్లుగా ముబల్లిఘీన్ మరియు మురబ్బీలను ఏర్పాటు చేసుకోగలము.

సేవలందించుటకు సిద్ధముగా నున్న కొందరు మురబ్బీలలో తలెత్తు ప్రశ్నలను గూర్చి నేను ఇచట చర్చించెదను. ఈ ప్రశ్నలను గూర్చి వారు అప్పుడప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటారు. వాటికి తగిన సమాధానాలను నేను ఇస్తూనే ఉంటాను. అందుకే నేను ఇక్కడ అట్టి విషయాలను గూర్చి చర్చించెదను. ఫలితముగా జమాఅత్ పదవిదారులకు కూడ పరస్పరం ఏవిధముగా సహాయమునందించు కొనుచు మనము ముందుకు సాగవలెనో తెలుస్తుంది. అనగా మురబ్బీలు, పదవిదారుల పరస్పరం. ఇందులో ప్రత్యేకించి సదర్‌లు, అమీరులు గలరు. ఎందుకనగా కొన్ని సందర్భాలలో పదవి దారుల పొరపాటుల వలన సమస్యలు ఏర్పడుతాయి. పరస్పరం మనస్ఫూర్తిగా సహకరించుకోలేక పోతుంటారు. లేదా ఒక వర్గము వారు మనస్థాపమునకు గురై పూర్తిగా సహకారం అందించలేక పోవుతుంటారు.

మా కార్యములలో సదర్ జమాఅత్‌లు ఎంత వరకు జోక్యం చేసుకోవచ్చును?, మా పరిధులు ఏమిటి?, వారి పరిధులు ఏమిటి? అని కొందరు మురబ్బీలు ప్రశ్నించెదరు. కొన్ని సందర్భాలలో మురబ్బీలు ఒక విషయమును సంస్కరణ కొరకు మెరుగైనదిగా భావించి దానిని జమాఅత్‌లో జారీ చేయుటకు ప్రయత్నించెదరు. కాని ఇలా చేయుట మంచిది కాదని కొందరు సదర్ జమాఅత్‌లు వారించెదరు. లేదా కొందరు వ్యక్తులు చాలా కాలంగా సదర్ జమాఅత్‌గా ఎన్నుకోబడడం వలన లేదా కొందరు సదర్‌ల స్వభావం వలన మేము చెప్పినదే సరైనది, మాకు అనుగుణముగానే మురబ్బీలు నడుచుకోవాలని ఆలోచిస్తుంటారు. అంతేగాకా సమావేశంలోనే, లేదా ప్రజల మధ్యలోనే మురబ్బీలతో సమాధానాలు కోరడం జరుగుతుంది. ఇది కూడ సరైన పద్ధతి కాదు. ఈ చర్యను ఆ నవ యువ మురబ్బీ తప్పుగా భావించును. అంతేగాకా వారు మనస్థాపానికి కూడ గురి అగుదురు. అలాంటి సమయంలో సదర్ జమాఅత్‌లకు సరిగా సమాధానములు కూడ ఇవ్వరు.

ఇలాంటి విషయంలో గుర్తుంచుకోవలసిన దేమనగా, నిర్వహాణ రీత్య వారిపై ఎవరిని బాధ్యులుగా నియమించుతారో వారి పట్ల విధేయతను చూపడం, తమ ఉత్తమ ప్రవర్తనను ప్రదర్శించడం తప్పనిసరి. ఒకవేళ ఏదేని సమస్యత్మాక విషయం చోటు చేసుకున్నచో అట్టి పరిస్థితులలో జమాఅత్ సభ్యులలో ఆందోళన ఏర్పడకుండా యుండుటకు నిశబ్దమును పాటించవలెను. ఏదైనా అన్యాయము జరుగుచున్నచో తమ జాతీయ అమీరు గారికి, సదర్, కేంద్రమునకు సమాచారం అందించవలెను. నాకు కూడ అట్టి అన్యాయమును గూర్చి వ్రాయవచ్చును.

మురబ్బీల గౌరవ, మర్యాదలను కాపాడవలెనని సదర్లకు, అమీర్లకు నేను సూచించుచున్నాను. గౌరవ, మర్యాద, సహాయము, సలహాలతో మురబ్బీతో అందరి కంటే ఎక్కువగా సదర్ జమాఅత్‌లు, అమీరులు జమాఅత్ పని చేయవలెను. సదర్ గాని, అమీరు గాని సకల అధికారములు తమ చేతులలో ఉంచుకొని తమ ఇష్టాను సారముగా పని చేయుటకు ప్రయత్నించకూడదు. మురబ్బీలు కూడ తమ అభిప్రాయమే సరైనదని అమలు చేయుటకు లేదా అమలు చేయించుటకు ప్రయత్నించకుండా సహాయంను అందించవలెను.

జమాఅత్ సభ్యుల బోధన, సంస్కరణ, జమాఅత్ వ్యవస్థ గౌరవమును కాఆడుటకు, ఖిలాఫత్‌తో అనుబంధమును ఏర్పర్చుట, దైవ ఏకత్వమును వ్యాపింపజేయుట, ఇస్లాం నిజమైన బోధనలను ప్రపంచములో వ్యాపింపజేయుట అను ఒకే ఉద్దేశము మనది. ఇందులో పరిధులు, అధికారాలు అను ప్రశ్న ఎందుకు తలెత్తును. పరస్పరం ఒకటై పని చేయవలెను. దీనిని గూర్చి అల్లాహ్ తాలా యొక్క ఈ ప్రాథమిక ఆదేశమును గుర్తుంచుకోవలెను. **“తాఅవను అలల్ బిర్రి వత్తఖ్వా”** (అల్ మాయిదా: 3) అనగా పుణ్యము దైవభీతి గల కార్యములలో పరస్పరం ఒకరు మరొకరికి సహకరించుకోవలెను. జమాఅత్ కు ఏ స్థాయిలో కూడ సేవ చేయు భాగ్యము లభించినను దానిని తమ అదృష్టముగా భావించవలెను. సేవ చేయుటకు నిష్టాపరత కూడ చాలా ముఖ్యము. నిష్టాపరత వలనే జమాఅత్‌కు ఆమోదిత సేవ చేయు భాగ్యము లభించును. అల్లాహ్‌తాలా భీతిని తమ దృష్టి యందుంచుకొని అతని ప్రీతిని పొందుటకే ఈ పని చేయవలెను. ఎక్కడైనను సదర్ లేదా పదవి దారులు, లేదా మురబ్బీల పరిధులు ఏమిటనగా, వారు సద్భావనతో, దైవభీతిని అనుసరించుచూ పరస్పరం ప్రేమానురాగాలను పెంచుకొనుచూ, అనుబంధాలను పటిష్టపర్చుతూ జమాఅత్ సభ్యులు విజ్ఞానపరంగా, ఆధ్యాత్మికముగా వృద్ధి చెందుటకు ఇరువురు తమ తమ బాధ్యతలను నెరవేర్చుటయే వారి వారి పరిధులుగా భావించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: **“తాఆవను అలల్ బిర్రి వత్తఖ్వా** యొక్క భావం ఏమనగా, బలహీనుల బరువు బాధ్యతలను మోయుము. విద్యా, ఆధ్యాత్మిక, విశ్వాస, ఆర్థిక బలహీనతలను దూరం చేయుటలో కూడ భాగస్వాములు కాగలరు. శారీరకముగా అనారోగ్యముగా నున్నను వారికి చికిత్స చేయించుము. బలహీనులకు బలవంతులు సహాయమును అందించి వారిని ముందుకు తీసుకరానంత వరకు ఏ సమాజం ఒక సమాజంగా గుర్తించబడదు. పెద్దవారు చిన్నవారికి సహాయం అందించవలెను. ఎంతో మృదువుగా, ప్రేమానురాగాలతో వారితో వ్యవహరించవలెను.”

ఈ విధమైన వ్యవహార శైలి పదవిదారులలో, సదర్ జమాఅత్‌లలో, మురబ్బీలలో తప్పక ఉండవలెను. అదే విధముగా మురబ్బీలు మరియు సదర్ జమాఅత్‌ల మధ్య కూడ పై విధమైన వ్యవహార శైలి యుండవలెను. సత్కార్యములు, నిష్టాపరతతో పరస్పరం సహకరించుకున్నచో జమాఅత్ సభ్యుల ముందు ఉత్తమ ప్రవర్తనను ప్రదర్శించిన వారలుగా, మార్గదర్శకులుగా కూడ నిలుచుదురు. అప్పుడే జమాఅత్ సభ్యులు ఆధ్యాత్మికతలో, విజ్ఞానంలో వృద్ధి గావించెదరు.

మరల చూచుటకు వచ్చిన అంశం ఏమిటనగా, కొన్ని సందర్భాలలో సదర్ లేదా పదవి దారులు లేదా మురబ్బీల మధ్య గల సమఖ్యతలో హెచ్చు తగ్గులు వచ్చినచో లేదా చిన్నపాటి పిర్యాదుకు అవకాశం ఏర్పడినను అక్కడ షైతాను ప్రవేశించుటకు ప్రయత్నించును. పావన గుణములు, సత్కార్యములు గల స్వభావములు అక్కడే తప్పటడుగులు వెయును. కొందరు మురబ్బీల పక్షంలో చేరి

సదర్ జమాఅత్ మీ పట్ల సరిగా వ్యవహరించలేదని తెలుపుచుందురు. మరికొందరు సదర్ జమాఅత్ పక్షంలో చేరి మురబ్బీ గారు మీ పట్ల సరిగా వ్యవహరించలేదని తెలుపుచుంటారు. వాస్తవానికి ఎవరినైతే సదర్ జమాఅత్ మరియు మురబ్బీ గార్లు సంస్కరించాలో వారే మురబ్బీ మరియు సదర్ జమాఅత్ మధ్య విభేదాలు సృష్టించి వారిరువురి మధ్యలో ఎడబాటును వేయుదురు, ఫలితముగా ప్రజలలో వ్యాకులత ఏర్పడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇట్లు తెల్పిరి: " ఒకరు మరొకరికి నష్టము కల్గించేవారు, నలుగురు కలసి కూర్చున్నచోట ఒకరు తమ నిరుపేద సోదరుని గూర్చి చాడీలు చెప్పుచూ పిర్యాధులు చేయుచున్నచో జమాఅత్ అనబడలేరు. ఇలా కానేకాకూడదు. కలసినప్పుడు శక్తి కల్గవలెను. శక్తి కల్గుటకు ఏకమై ఒక్కరి వలె మారుము. ఇందులో ప్రేమాను రాగము, శుభములు కలుగుటకు శక్తి ఏర్పడి, ఐక్యత ఏర్పడుటకు ప్రయత్నించుము."

వారు (అ) మరల ఇట్లు తెల్పిరి: "ప్రవర్తనల శక్తులను విశాలము చేయవలెను. అందరితో ప్రేమానురాగాలతో వ్యవహరించినప్పుడే ఇది సాధ్యమగును. సమస్త అలవాట్లపై కరుణ, క్షమించు గుణములకు ప్రాధాన్యత నివ్వవలెను. " మానవులలో ప్రత్యేకించి పదవి దారులు, మురబ్బీల వంటి బాధ్యతలు అప్పగించబడిన వారిలో ఈ అలవాట్లు అధికముగా ఉండవలెను. కరుణ, సానుభూతి, తప్పులను కప్పి పుచ్చడం వంటి సుగుణాలను ఇతర అలవాట్లపై ప్రాధాన్యం చేసుకోవాలి. అందరి కన్న అధికముగా మీలో కరుణ ఉండవలెను. మీలో ఇతరుల కన్న అధికముగా సానుభూతి ఉండవలెను. ఇతరుల తప్పిదాలను మీరే అధికముగా కప్పిపుచ్చాలి. మరల ఇట్లు తెల్పిరి: " చిన్న చిన్న విషయాలకే కోపాన్ని ప్రదర్శించుకోకూడదు. అలా అయినచో ఇతరుల హృదయం గాయపడును, కలత చెందును.

( మల్ఫూజాత్ సంపుటి 3, పుట 347-348, ప్రచురణ 1985)

ఇలా విడమర్చి చెప్పుచున్నంత మాత్రమునా జమాఅత్ పదవి దారులు, సదర్ లేదా అమీర్ మురబ్బీల మధ్య లేదా జమాఅత్‌లో విభేదాలు అధికమైనవని దీని అర్థం కానేకాదు. అలా ఏ మాత్రం కాదు. ఒక్కరు ఇద్దరు ఇలాంటి వారు ఎక్కడో ఒక చోట ఉండే ఉంటారు. నా దృష్టిలో మాత్రం ఇలాంటి విషయాలు సవంత్సరము మొత్తములో ఒకటి, రెండు సార్లు మాత్రమే వస్తుంటాయి. సదర్, అమీర్ మరియు మురబ్బీల కార్యము చాలా విశృతమైనది. అందుకే నేను ఈ విషయాలను విడమర్చి తెలుపుచున్నాను. ఒకవేళ ఇలాంటి సమస్యలు ఎక్కడైన ఎదురైనచో వెంటనే వాటి పరిష్కారానికి తగిన మార్గంను అన్వేషించవలెను. ఎందుకనగా అధిక సందర్భాలలో పరస్పర విరోధం కేవలం పరస్పరం వరకే పరిమితం కాకుండా జమాఅత్ వ్యక్తుల పైన కూడ దాని ప్రభావం పడుతుందని నిజనిర్ధారణకు వచ్చినది. షైతాన్ వీటి నుండి అక్రమముగా లాభము పొందుటకు ప్రయత్నించును. అందుకే వీరిరువురు తమ బాధ్యతలను, కార్యదీక్షతను తమ ముందుంచుకొని ఎల్లవేళల నడుచుకోవాలి. వారిపై జమాఅత్ బోధనలను వ్యాపింపజేయు, ఆధ్యాత్మికతను పెంపొందించు, వ్యవస్థను పటిష్టము చేయు బాధ్యతలు గలవు. కావున వారందరు కలసి మెలసి ఈ బాధ్యతలను నెరవేర్చవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు కూడ కలసి మెలసి పని చేసినప్పుడే ఉత్తమ ఫలితములు లభించునను విషయమును ఎంతో క్లుప్తంగా వివరించిరి. వారిట్లు తెల్పిరి: " ఏ పని రెండు చేతులు కలిసి చేసినచో పూర్తి అగునో ఆ పనిని కేవలం ఒక్క చేతితో చేసినచో పూర్తిగాలేదు. ఏ గమ్యాన్ని రెండు కాళ్ల ద్వార చేరుకోగలమో ఆ గమ్యమును కేవలం ఒంటి కాలితో చేరుకోలేము. ఇదే విధముగా మన విజయములన్నియు మన సమాజం మరియు ప్రళయ కాలంపై గల విశ్వాసంపైనే ఆధారపడి యున్నవి. కావున కేవలం ఒకే ఒక వ్యక్తి ప్రాపంచిక పరమైన లేదా ఆధ్యాత్మిక పరమైన ఏదేని పనిని సంపూర్ణముగా చేయగలడా?. ఎన్నడు చేయలేడు. అది ప్రాపంచిక పనియైన, ధార్మిక పని అయిన ఇతరుల సహాయం లేకుండా అది ఎన్నడు పూర్తి గాలేదు. "

( బరాహీనే అహ్మదియ్య , రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 59)

మరల వారు ఇట్లు తెల్పిరి: "ప్రత్యేకించి ఒక ప్రత్యేక లక్ష్యము కల్గియున్న, ఘనత గల ఏ కార్య నిర్వాహణకైన పరస్పర సహాయ సహకారముల అవసరం ఎంతైన ఉండవలెను"

( బరాహీనే అహ్మదియ్య , రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 59)

సదర్ గాని, అమీర్ గాని సకల అధికారములు తమ చేతిలో యుంచుకొని తమ ఇష్టానుసారంగా పని చేయుటకు ప్రయత్నించరాదు. మురబ్బీలు కూడ తమ అభిప్రాయమే సరైనదని వాటిని అమలు చేయుటకు లేదా చెయించుటకు ప్రయత్నించకుండా సహాయమును అందించవలెను. ఎందుకనగా జమాఅత్ సంస్కరణ బాధ్యత మురబ్బీపై గలదు. నేను ముందుగా తెల్పినట్లు మురబ్బీలకు ధార్మిక పరిజ్ఞానం అధికముగా ఉండవలెను. ధార్మిక పరిజ్ఞానంను పెంపొందించు కొనుటకు ప్రయత్నించవలెను. ఆధ్యాత్మికతను పెంపొందించుటకు ప్రయత్నించవలెను. అందుకే అతని దైవ భీతి ప్రామాణికము కూడ ఇతరుల కన్న అధికముగానే యుండవలెను. ఈ విషయమును మురబ్బీలు అర్థం చేసుకున్నప్పుడు, అందుకు తగినట్లుగా ప్రణాళికను ఏర్పర్చుకున్నప్పుడు పదవి దారులలో, జమాఅత్ సభ్యులలో స్వచ్ఛందంగానే మురబ్బీల స్థాయి ఏర్పడును.

అదే విధముగా సదర్ జమాఅత్ మరియు అమీరే జమాఅత్‌లు గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా, నిర్వాహన నామకునిగా జమాఅత్ ఏర్పాట్లు, నిర్వాహన బాధ్యతలను సరిగా నడిపించు బాధ్యతలు వారివే, ఇందుకోసం వర్తమాన ఖలీఫా గారు వారిని తమ ప్రతినిధులు నియమించుకొనిరి. అదే విధముగా జమాఅత్ సభ్యుల ధార్మిక, ఆధ్యాత్మిక అభివృద్ధి, పటిష్టతలకు అందుకు తగిన ఏర్పాట్లు చేయుటకు, సౌకర్యములు కల్పించు బాధ్యత మురబ్బీలపై గలదు. ఈ బాధ్యత దృష్ట్యా వారు కూడ వర్తమాన ఖలీఫా గారి ప్రతినిధులు గానే నియమించబడుదురు. అందుకే పరస్పరం ఇరువురు అనగా సదర్ జమాఅత్‌లు లేదా అమీర్ జమాఅత్‌లు మరియు మురబ్బీలు సహాయ సహకారములు అందించుకొనుచు , ఒక ప్రణాళిక ప్రకారం పని చేసినచో జమాఅత్‌ను కూడ నిర్వాహణ దృష్ట్యా పటిష్టముగా చేయగలరు. ఫలితముగా జమాఅత్ సభ్యుల ధార్మిక, ప్రాపంచిక ప్రామాణికములు కూడ వృద్ధి చెందుచూ వెళ్ళును.

ముబల్లిఘ్‌లను మాత్రమే కాకుండా జీవిత సమర్పికులందరి గౌరవము, మర్యాదను తమ హృదయములో కల్పించుకొనుట, జమాఅత్ సభ్యుల హృదయములలో ఏర్పాటు చేయుట సదర్, అమీర్ మరియు పదవిదారులందరి బాధ్యతయేనని నేను గతంలో కూడ ఈ విషయమును మీకు సంక్షిప్తముగా తెల్పినాను. వారిని గౌరవించుట, వారికి గౌరవం కల్పించుట మీ కర్తవ్యము. తద్వారా మురబ్బీ, ముబల్లిఘ్ మరియు జీవిత సమర్పితుని ప్రాముఖ్యత బహిర్గతమగును. ఫలితముగా అధిక సంఖ్యలో యువకులు తమను తాము జమాఅత్ సేవకు అంకితము చేసుకుందురు.

ఏది ఏమైప్పటికి ధార్మిక సేవకు తమను తాము అంకితం చేసుకోవడం మరియు మురబ్బీ లేదా ముబల్లిఘ్ కావడం దైవానుగ్రహం పొందాడానికే అయినను ఈ అవగాహన, ఈ పరిజ్ఞానం నెందు క్రమ క్రమముగా వృద్ధి చెందుతూ ఉంటాయి. వక్ఫీనే నౌ కు చెందిన యువకులు అధిక సంఖ్యలో జమాఅత్ సేవకు తమను తాము అంకితం చేసుకొను ఉత్సాహం ఉప్పొంగుటకు ఒక బాహ్యా ప్రేరణ కూడ అవసరముండును. ఇది మానవ నైజం. దీనిని ఎవరు తిరస్కరించలేరు. వారికి అంకిత భావం మరియు ధార్మిక సేవల ప్రాధాన్యత తెలసినప్పుడు, ప్రతి పనిని వారు కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కోసం చేయవలెననే అవగాహన వారికి కల్గినప్పుడు, వారిలో అంకిత స్ఫూర్తితో పాటు ఆధ్యాత్మిక ఎదుగుదల కూడ జరుగును. అప్పుడు ఒక ధార్మిక సేవకుడు ప్రపంచీకుల ప్రవర్తనలకు, ప్రపంచ నడవడికకు, ప్రపంచమునకు ఎలాంటి ప్రాముఖ్యతను ఇవ్వడు, ఇవ్వకూడదు. ఇదే అసలైన జీవిత సమర్పికుల లక్ష్యం కావలెను.

అందుకే సదర్‌లు, అమీరులు, పదవి దారులు మరబ్బీల పట్ల, జీవిత సమర్పితుల పట్ల చూపే ప్రవర్తనలలో ఎంతో విధేయతను ప్రదర్శించవలెను. తద్వారా రాబోవు కాలంలో మురబ్బీల నిబంధనలు సులువుగా మారును. అంతేగాకుండా యువకులలో అధికుల హృదయాలలో మురబ్బీలు, ముబల్లిఘ్‌లు కావలెననే కోరిక మరియు జీవిత సమర్పితులు కావాలనే ఆకాంక్ష అధికముగా కల్గును. నేను ముందుగానే తెల్పినట్లు మనకు అధిక సంఖ్యలో మురబ్బీల అవసరం గలదు. వాఖ్ఫీనే నౌ యువకులకు మరియు నవయువకులైన మురబ్బీలకు నేను తెలుపునదేమనగా, ప్రపంచము మీ స్థాయిని గుర్తించినా, గుర్తించక పోయినా, సదర్, అమీర్, పదవి దారులు మిమ్ములను గౌరవించినా, గౌరవించక పోయినా మీరు త్యాగము చేస్తామని అల్లాహ్ తాలాతో చేసిన ప్రతిజ్ఞను సదుద్దేశముతో నిర్వర్తించుము. నా జన్మకు ముందే నా తల్లిదండ్రులు నన్ను అంకితం చేసారు, యవ్వనంలో అడుగిడి నేను ఆ అంకితంను పునరుద్ధరించు కున్నాను, కావున నేను ప్రపంచం వైపు దృష్టిని మరల్చకుండా దేవుని వైపు దృష్టిని కేంద్రికరించి, జమాఅత్ అవసరాలను తీర్చుటకై నేను జామియాలో ప్రవేశం పొందుటకు సిద్ధముగా

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 26 - OCT - 2023 Issue No. 43

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

యుండవలెను అనే కోణంలో వాఖ్ఫీనే నౌ ఆలోచించాలి. ఆ తరువాత వారు మురబ్బీలుగా బాధ్యతలు చేపట్టిన తరువాతఅన్ని విషయాలకై వారు అల్లాహ్ సన్నిదిలో మాత్రమే మోకరిల్ల వలెను. ప్రజల నడవడికను గూర్చి పట్టించుకోకూడదందు. అనగా సాధారణముగా మానవుడు ఎల్లప్పుడు దేవుని సన్నిదిలోనే మోకరిల్లవలెను. కాని ఇక్కడ నేను మోకరిల్లవలెను అని తెల్పిన విషయం యొక్క అర్థమేమనగా, పదవి దారులు ఏమి అనుకుంటున్నారనే ఆలోచన వారిలో కలుగకూడదు. ఒకవేళ ఏదేని పిర్యాధు వచ్చినచో దానిని ప్రజలలో ప్రచారం చేయుటకు బదులు దేవునికే విన్నవించవలెను. ప్రజల విధి విధానాలను పట్టించుకోకూడదు.

ఒక జీవిత సమర్పికుడు తమ జీవితమునంతయు ధార్మిక సేవకై అంకితం చేసుకొనును. వారు తమ జీవితంను అల్లాహ్ తాలా ధర్మమునకు సేవ చేయుటకై అర్పించుకొనును. కాని ఒక పదవి దారుడు తాత్కాలికముగా కేవలం కొన్ని సంవత్సరముల కోసమే పదవి దారుడిగా ఎన్నుకోబడుతాడు. ఒకవేళ ఎవరేని ఒక పదవి దారుడు జమాఅత్ కోసం ప్రయోజకుడు కానిచో, జమాఅత్‌కు ప్రయోజనం చేకూర్చే బదులు పీడనమును సృష్టించుచున్నచో అలాంటి పదవి దారుల నుండి విముక్తి కల్గించవలెనని అల్లాహ్ తాలాతో దుఆ చేయగలరు. ఎందుకనగా పదవి దారులు సరైన మార్గములో నడవ వలెనని వారి కోసం దుఆ చేయడం కూడ ఒక మురబ్బీ బాధ్యతయే. అల్లాహ్ తాలా సర్వజ్ఞానుడు, సర్వ శక్తిమంతుడు. అతడి దృష్టిలో అట్టి పదవి దారుడు ప్రయోజకుడు కానిచో అల్లాహ్ తాలా అతనిని అట్టి పదవి నుండి దూరం చేయును. ఒక వేళ ఆ పదవి దారునిలో గల విశిష్టతల వలన అల్లాహ్ తాలా అతనిని ఆ పదవిలో కొనసాగించుటకు నిశ్చయించుకున్నచో అట్టి పదవి దారునిలో గల బలహీనతల వలన ఏర్పడు అసమానతలను అల్లాహ్ తాలా స్వయముగా దూరం చేయును. ఇది అల్లాహ్ బాధ్యత. మురబ్బీ ఎల్లప్పుడు సహాయంను అందించవలెను, వారి కోసం దుఆ చేయవలెను.

జమాఅత్ సభ్యుల గృహాలలో పదవిదారులను గూర్చి ప్రతి కూల మాటలు మాట్లాడుకోవద్దని మనము ఆశించుచున్నందున సదర్లు, అమీర్లు, పదవి దారుల గృహాలలో కూడ ఒకరికి వ్యతిరేకముగా ఏ విషయాలను గూర్చి కూడ చర్చించుకోవద్దని, ఈ ఆదేశమును గట్టిగా పాటించవలెనని నేను పదవి దారులకు, మురబ్బీలకు ఇరువురికి తెలుపుచున్నాను. మురబ్బీల సంతానంలో, పదవి దారుల సంతానంలో కూడ జమాఅత్ వ్యవస్థ, జీవిత సమర్పితుల ఏదేని విధానంలో జమాఅత్ సేవ చేయువారి గౌరవము ఏర్పడుచున్నచో అనుకూల విషయాలను గూర్చి నిస్సందేహముగా మాట్లాడుకోవచ్చును.

పదవి దారులు ప్రత్యేకించి సదర్లు, అమీర్లు కూడ జమాఅత్ సభ్యుల పట్ల ఎల్లప్పుడు ప్రేమానురాగాలతో కూడిన రెక్కలను తెరచి విస్తరించి ఉంచవలెను. ఏ దేని పదవి లభించడం మీ హక్కుగా భావించకూడదు. ఇది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం మాత్రమే. అందుకే అల్లాహ్ తాలా యొక్క ఈ అనుగ్రహమును ఎంతో విధేయతతో కాపాడుకొనుము. అంతేగాకా వర్తమాన ఖలీఫా మీపై ఎంతో నమ్మకాన్ని కల్గి ఉంటూ ఈ జమాఅత్‌నుపర్యవేక్షించు బాధ్యతను మీకు అప్పగించిరి. కావున ఆ బాధ్యతలను నెరవేర్చుటకు ప్రయత్నించుము. మేము సురక్షితముగా రెక్కల నీడన ఉన్నాము అని తమ జమాఅత్‌లోని ప్రతి సభ్యుడు భావించునట్లుగా వ్యవహరించవలెను. ప్రతి ఒక్కరితో సదా వినయము, చిరునవ్వుతో మాట్లాడుము. కార్యలయపు కుర్చి తమలో అహంకారమును కల్గించకుండా అధికముగా వినయమును కల్పించవలెను. ప్రతి పదవి దారుని, ముబల్లీఘ్ తలపులు ఎల్లప్పుడు ప్రతి ఒక్క వ్యక్తి కొరకు తెరచి ఉండవలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శనమును మనము ఎల్లప్పుడు జ్ఞప్తియందుంచు కోవలెను. వారు (స) ఎల్లప్పుడు చిరునవ్వుతో కలుసేవారని ఉల్లేఖనంలో గలదు.

(సహి బుఖారి, కితాబుల్ అదబ్, బాబ్ అత్తబస్సుం వల్ జహక హదీస్ 6089)

అదే విధముగా మా సమస్యలను జమాఅత్ నిర్వాహకులకు అప్పగించినచో కొన్ని నెలల వరకు ఆ సమస్యకును గూర్చి పట్టించుకోవడం లేదని కొందరు పిర్యాధులు చేస్తుంటారు. వాస్తవానికి నేను గత సంవత్సరము ఇట్టి విషయాలను గూర్చి ఎన్నో జుమా ప్రసంగములలో వివరించాను. ఎన్నో సమస్యలను త్వర త్వరగా ముగించవలెను. తాత్సారం చేయకూడదు. ఒకవేళ ఏదేని కారణం చేత ఆలస్యం అయినచో, అన్వేషణ ప్రారంభించినచో, సమీక్ష జరుపుచున్నచో అందుకు తగిన వివరములను పిర్యాధు చేసిన వారికి లేదా ప్రభావితులు అయినవారికి మరి కొంత అలస్యము కావచ్చునని సమాచారం అందించవలెను. వారి లేఖలకు ఖచ్చితముగా సమాధానములు పంపవలెను. ఒకవేళ పీడిత ప్రజలకు సమాధానం ఇచ్చి సంతృప్తి పర్చినచో, పదవి దారులు ప్రత్యేకించి సదర్లు, అమీర్లు చిరునవ్వుతో ప్రజలతో భేటి అయినచో వారి సగం సమస్య దూరం అవుతుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ప్రతి చిన్న విషయమును నేర్పించిరి. ప్రతి నడవడికను వారు మనకు అలవర్చిరి. వాటిని మనము అనుసరించినచో సదర్, అమీర్లు, పదవి దారులపై ఇతరులకు గల ఫిర్యాధులు కూడ సగం వరకు తగ్గుముఖం పట్టవచ్చును. ఇతరులతో ఉత్తమముగా వ్యవహరించు విషయమును గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వలస్లం ఇట్లు ఉపదేశించిరి: చిన్న పాటి సత్కార్యమును కూడ తక్కువగా భావించకుము. అతడు తన సోదరుడితో ఆనందముతో పలుకరించడం కూడ ఒక సత్కార్యముగానే భావించబడును.

( సహీ ముస్లిం, కితాబుల్ బిర్రు, వస్వాలాత్ హదీస్ 2626)

అల్లాహ్ తాలా ప్రతి చిన్న పనికి ప్రతిఫలమును అందించును. సంతోషంతో ఇతరులను కలువడం కూడ సత్కార్యము చేయుటకు ప్రోత్సాహకమే అగును. అందుకే ప్రతి ఒక్కరు సత్కార్యములతో తమ పల్లమును భారముగా చేసుకోనుటకు ప్రయత్నించవలెను.

జమాఅత్ పదవి ఎలాంటి గొప్పదనమును సృష్టించుటకు కాదని వినయమును పెంచుటకని పదవి దారులు సదా గుర్తుంచుకోవాలి. కనుక ప్రతి నిర్ణయము, ప్రతి పనిని అల్లాహ్ తాలా భయమును హృదయాలలో యుంచుకొని అతి వినయము, న్యాయముతో నిర్ణయించుటకు ప్రయత్నించవలెను. పదవి దారులను, అధికారులను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హెచ్చరించిన విషయమును గుర్తుంచుకొన్నచో నిశ్చయముగా పని ప్రామాణికములో, న్యాయ ఆశయాలలో ఎంతో మేరుగుదల వచ్చే అవకాశము అధికముగా యున్నది. ఒక సందర్భమున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి: అల్లాహ్ తాలా ఎవరిని ప్రజలకు పర్యవేక్షకునిగా, బాధ్యునిగా చేయునో అతడు పర్యవేక్షణలో, తమ విధులను నిర్వర్తించుటలో, వారికి మేలు కల్గించుటలో నిర్లక్ష్యము వహించినచో అతను మరణించిన తరువాత అల్లాహ్ తాలా అతనికి స్వర్గమును నిషేదించును.

( సహీ బుఖారి కితాబుల్ ఎహ్కామ్, హదీస్ సంఖ్య 7151)

ఇది ఎంతటి గట్టి హెచ్చరికయో గమనించండి, మానవునికి వణుకు పుట్టించును. అల్లాహ్ తాలా పట్ల, ప్రళయ దినము పట్ల నమ్మకమున్నచో ప్రతి పదవి దారుడు ఎంతో భయముతో పని చేయవలెను. మరొక సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: న్యాయముతో వ్యవహరించు అధికారి ప్రళయ దినమున అల్లాహ్ తాలాకు అందరి కన్న అధికముగా ప్రీతి పాత్రుడగును. క్రూరుడైన అధికారి అందరి కన్న ఎక్కువగా ద్వేషించబడును.

( సునన్ తిర్మిజి, అబువాబుల్ ఎహ్కామ్ హదీస్ సంఖ్య 1332)

అందుకే అమీర్ల నుండి చిన్న చిన్న పదవి దారుల వరకు, వారి ప్రాంతాలలో వర్తమాన ఖలీఫా గారిప్రతి నిధులుగా నియమించబడిన వారందరు తమ తమ బాధ్యతలను నిర్వర్తించుటకు ఎల్లవేళల ప్రయత్నించ వలెను. అందుకు అల్లాహ్ తాలా నుండి తప్పకుండా అతని అనుగ్రహమును కోరుకోవలెను.

అదే విధముగా ఉపశాఖల పదవి దారులు కూడ తమ బాధ్యతలను తప్పకుండా గుర్తుంచుకోగలరు. ఉపశాఖల వారు, అన్సారులు, ఖుద్దాములు, లజ్నా అందరు అన్ని విధాలుగా క్రీయాశీలకులుగా మారవలెను.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz